REGD. No. H 18 | విడిప్రతి 0-25 పై. | 21-4-67 శుక్రవారం

See from tomorrow
in
LEELA MAHAL
NELLORE.
'REVENGE OF
SPARTACUS'
A picture of revolt of
slaves & gladiators

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు
సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 16

మద్రాసులో
ఎక్కడ దిగుతారు?
విజయలాడ్జిలో
దిగండి.
★★★
ప్రొప్రయిటరు
మీ మిత్రుడు
కె. లక్ష్మీనారాయణ.

# రాష్ట్రపతి ఎన్నిక – జకీర్‌హుస్సేన్‌కు ముఖ్యమంత్రి ఎన్ని ఓట్లు సంపాదించగలుగుతారు?

రాష్ట్రపతి పదవికై జరుగబోవు పోటీ, ఆంధ్ర శాసనసభలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారి పలుకుబడికి సవాల్ కాబోతున్నదంటే అతిశయోక్తి కాదు.

కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థియైన డాక్టర్ జాకిర్‌హుసేన్ గెలుపుకు, ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ప్రధానంగా ఆధారపడుతున్న రాష్ట్రాలు మహారాష్ట్ర, మైసూర్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లని అందరికీ తెలిసినదే. వీటిలో ముఖ్యంగా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ శాసనసభల్లో కాంగ్రెస్‌కు పెద్ద మెజారిటీలు వున్నాయి. ఆంధ్ర శాసనసభలో, కాంగ్రెస్ మెజారిటీ పేరుకు 22 అయినప్పటికీ, లంగా ఉండనడంలో సందేహంలేదు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చెందిన నార్గురు న్యాయవాదులు ఒక సంయుక్త ప్రకటనచేసి, సుబ్బారావుగారి అభ్యర్థి

## మా హైదరాబాదు విలేఖరి

త్వాన్ని సమర్థించారు. ఆయన నిర్ణయాన్ని విమర్శించినందుకు మాజీ అటార్నీ జనరల్ సెతల్వాడ్‌ను వీరు ఖండించారు కూడా. చిత్రమేమిటంటే శ్రీ సెతల్వాడ్ సుబ్బారావుగారిని విమ

## రాజధాని శాంతిభద్రతలు: ఏ. సి. చర్యలు

లోను ఏ. సి. సుబ్బారెడ్డిగారుచేసిన ప్రకటనలనుబట్టి, ఆయన మంత్రివర్గంలో చేరిన అనంతరం, తిరుగుబాటువర్గంలో చీలికలు వచ్చాయనుకోవడం నిరాధారమని తేలిపోయింది. తమవర్గానికి అధికప్రాతినిధ్యం కోసం తమప్రయత్నం కొనసాగుతూనే వుంటుందని శ్రీ సుబ్బారెడ్డిచెప్పారు.

సుబ్బారెడ్డిగారి రాజకీయాలమాట ఎలా వున్నా, రాష్ట్రంలో, ముఖ్యంగా రాష్ట్రరాజధానిలో, శాంతిభద్రతలను నెలకొలిపేటందుకు ఆయన దృఢంగానంకల్పించి చర్యలు తీసుకుంటూవుండడం ముదావహం.

గత రెండు సంవత్సరాలనుండి రాజధానిలో అల్లరిమూకలు బాగా విజృంభించి

ఇంటర్వ్యూలకు కాలపరిమితిని విధించడం సంతోషించదగినది. ఆయన చెప్పినట్లు ఈ మూడు సంవత్సరాల్లో ఆయన గృహం తిరునాళ్లవలె వుండంటే అతిశక్తి కాదు. ఒకొక్కసారి ఆయన్నుఒంటరిగా, పత్రికావిలేఖరులుకూడా కలుసుకొనడం అసాధ్యమైపోయేది. విలేఖరులు మాట్లాడుతూవుంటే తలుపులు తీసుకొని లోపలకు ఎవరిపడితే వారు వచ్చేయడం పరిపాటై పోయింది. ఐతే వీరంతా ప్రజలనుకుంటే పొర

—కొరవ 8 వ పేజీలో

కనీసం మరో నలభైదాక కాంగ్రెస్‌కు, ముఖ్యంగా బ్రహ్మానందరెడ్డిగారికీ, అనుకూలంగావున్న శాసనసభ్యులు వున్నారని అంచనా.

మొత్తం ఆంధ్ర శాసనసభలో, జాకిర్ హుసేన్‌కు 200 వోట్లు సాధించాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నట్లు తెలుస్తున్నది. ఐతే ఇది సంభవమా అని ఆలోచించవలసి వస్తున్నది.

స్వతంత్రపార్టీ, ఉభయ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, జనసంఘం ముగ్గురు, సం. సోషలిస్టులు ఇద్దరు, రిపబ్లిక్‌పార్టీ జనకాంగ్రెస్‌కు చెందిన దాదాపు 25 మంది(?)–ఇలా దాదాపు 80 మందిప్రతిపక్షంవారు కోకా సుబ్బారావుగారికి వోటు చేయక మానరు. పోతే పీపుల్సు డెమాక్రటిక్‌పార్టీ సభ్యులంతా కాంగ్రెస్ అభ్యర్థి

ర్శిస్తూ ప్రకటన చేయడానికి కొద్దిరోజులు ముందు ఇక్కడకు, సరసరాజుగారి చిత్రపటా విష్కరణకై రావడం సంభవించింది. అప్పుడాయన ప్రకటించిన అభిప్రాయాలు వేరుగా ఉన్నాయి. సుబ్బారావుగారు రాష్ట్రపతి పదవికి అన్నివిధాలా యోగ్యులనీ, వారు పోటీకి పూనుకొనడంలో అభ్యంతరకరమైన దేమీలేదనీ అప్పుడాయన అన్నారట. అందుకే ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తులందరూ అలా సంయుక్త ప్రకటన చేయవలసి వచ్చింది.

ఈ ఎన్నికలఫలితమేమైనప్పటికీ, రాష్ట్రపతిపదవికి పోటీచేస్తున్న అభ్యర్థులు యిద్దరినీ ఆంధ్రులుగానే ఢిల్లీలో చెప్పుకుంటున్నారు. డాక్టర్ జాకిర్‌హుసేన్ చిన్ననాట హైదరాబాదులోనే గడిపారు. వారు అలీగఢ్ విశ్వవిద్యాలయంలో వున్నత

శాంతిభద్రతలను లోపింపచేశారు. ఎన్నికలముందు తరువాత యివి మతకలహాల రూపంకూడాదాల్చాయి. అల్లరిమూకల విశృంఖలవిహారానికి స్థానికులైన కొందరు శాసనసభ్యులు వారికి అభయహస్తమిస్తూ వుండడమేనని వేరే చెప్పనక్కరలేదు. కొన్నిహత్యలు జరిగిన అనంతరంకాని ప్రభుత్వం మేలుకొనలేదు. నగరం పాతభాగాన్నంతా యిటీవల పోలీసులు బాగా గాలించి లైసెన్సులులేని ఆయుధగారాలను కనిపెట్టి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. రౌడీలను అరెస్టుచేశారు. ఐతే క్రితంనెల జరిగిన హత్యలకు బాధ్యులైన వారిని ఇంకా పోలీసులు పట్టుకోలేకపోవడం శోచనీయంగావుంది.

♣

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు

## బ్రహ్మానందరెడ్డిగారి 'ధర్మదర్శనం'

కనుకూలంగా ఓటు చేస్తారా అని, కాంగ్రెస్ పార్టీలోకూడా అందరూ వోటు చేస్తారా అనే ప్రశ్నలు పరిశీలకులు వేసుకోవలసి వస్తున్నది. పీపుల్సు డెమాక్రటిక్‌పార్టీలో ఈ విషయమై చీలికలు వచ్చినట్లే కనిపిస్తున్నది. అలాగే అభ్యర్థి మతం, కులం కూడా కొన్ని వోట్లు పడడానికో పడకపోవడానికో కారణంభూతం కావచ్చును. ఎంతైనా 170 దాకా డాక్టర్ జాకిర్ హుసేన్‌కు వోట్లు రావచ్చును.

ప్రజాభిప్రాయం, ముఖ్యంగా మేధావుల్లో కోకా సుబ్బారావుగారికి అనుకూ

విద్యకై వెళ్లకముందు ఇక్కడే విద్యార్జన చేశారు. గిరిగారు సరేసరి. ఉపరాష్ట్రపతిగా ఆయనఎన్నిక ఖాయం. లోక్‌సభ సభ్యులు, రాజ్యసభసభ్యులుమాత్రమే ఉపరాష్ట్రపతిని యెన్నుకుంటారు. ఈ రెండు సభల్లోను కాంగ్రెస్‌కు బలం బాగావుంది. రాష్ట్రపతి పదవి జాకిర్‌హుసేన్‌గారికి ఓటుచేయని కాంగ్రెస్ ఎంపీలు యెవరైనా వున్నా, వారు గిరిగారికి ఓటుచేయడం ఖాయం.

♣

తెనాలిలోను, తరువాత హైదరాబాదు

ఇటీవల ఒక పత్రికా ప్రకటనచేస్తూ గత మూడు సంవత్సరాలనుండి తనను చూడడానికి వస్తున్న ప్రవాసీకం కారణంగా తన అధికార బాధ్యతలను నిర్వర్తించడం అసాధ్యమై పోతున్నదని, ఇకముందు ప్రజలు ఎవరైనా తనను చూడదలచితే మధ్యాహ్నం 3-30 నుంచి 6 లోపల మాత్రమే తన నివాసగృహానికి రావలసివుంటుందనీ, మిగతా కాలమంతా అధికార కార్యభార నిర్వహణకే వినియోగించబడుతుందని తెలియజేశారు.

ఇన్నాళ్లకైనా ముఖ్యమంత్రి తమ

## ఆస్థానకవి అస్తమయం

ఆంధ్ర ఆస్థాన కవి, సంస్కృత మహాపండితుడు, అవధాన శిరోమణి శ్రీ కాశీ కృష్ణాచార్యులుగారు 19 వతేది రాత్రి గుంటూరులో అస్తమించారు. వారి వయస్సు 98 సంవత్సరాలు.

కృష్ణాచార్యులుగారి భౌతిక కాయానికి రాజలాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి.

కోట సమితి సమ్మేళనం

జిల్లా రైతుమహాసభ

(ఈ కార్యక్రమం మార్పును ప్రజలు గమనించాలె)

27-4-67 సాయంకాలం 5 గం॥కు

అధ్యక్షులు:- శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి

ప్రారంభకులు:- శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి
(ముఖ్యమంత్రి)

ఉపన్యాసకులు:- శ్రీ కె. వి. రఘునాథరెడ్డి (కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖామాత్యులు): శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ (కార్మిక మంత్రి): శ్రీ శీలం సిద్ధారెడ్డి (చిన్ననీటిపనరుల మంత్రి): శ్రీ ఎగ్. చెంచురామానాయుడు (పురపాలకమంత్రి).

సభానంతరం సినీనటులు రామమోహన్ - సుకన్య- సాంస్కృతిక ప్రదర్శనలు.

28-4-67 కార్యక్రమం

అధ్యక్షులు:- శ్రీ జి. సి కొండయ్య: ఉపన్యాసకులు:- శ్రీ పి. వి. నరసింహరావు (వైద్య ఆరోగ్యశాఖామాత్యులు): శ్రీ జె. వి. నరసింగరావు (భవనాలు, రహదార్లశాఖామంత్రి)

29-4-67 కార్యక్రమం

అధ్యక్షులు:- శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి
శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారిచే బహుమతి ప్రదానం.

27, 28 తేదులలో భారీఎత్తున పశుప్రదర్శనం ఏర్పాటు చేయబడినది.

జమీన్‌రైతు

సంవత్సరం చందా ... రు. 12-00
6 మాసములకు ,, 7-00
అంతకు తక్కువ కాలమునకు పంపబడదు.

## ఇల్లు అమ్మకం

నెల్లూరు, వేమ్ముతోటలో ఆవర్ణ అనే పేరుగలిగిన నా ఇంటిని అమ్మ దలచుకొన్నాను.

స్థలం - 85 అంకణాలు; శ్లాబు వేసిన 21 అంకణాలు, పెంకు వేసిన 4 అంకణాల కట్టుబడి. ఎలెక్ట్రిక్ పై అయినది; కొళాయిలు ఆ నీటికి వచ్చినం.

ఇష్టమున్నవారు మాట్లాడవచ్చును.
—మరుపూరు కోదండరామరెడ్డి.

## ఆవులు అమ్మకం

★ ★ ★

నా స్వంత ఆవులు మొత్తం 80 పశువులు వున్నవి. అన్నియున్ను ఒకటిరెండు యీతలవి. గాన మొత్తముగా కొనదల చినవారు కనుపర్తిపాడుకి వచ్చి నాతో మాట్లాడవచ్చును.

కాటంరెడ్డి వెంకట్రామరెడ్డి,
కనుపర్తిపాడు.
నెల్లూరు తాలూకా.

## ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుశాఖ - నెల్లూరు

పనిపేరు:— చిత్తూరుజిల్లాలోని బాహు దానది ప్రాజెక్టు L. S. 950' నుండి 2200' వరకు కట్ ఆఫ్ ట్రెంచిని తవ్వి మరలా పూడ్చుట.

సూపర్‌నెంటు ఇంజనీరుగారి ఆఫీసులో 6-5-1967 తేదిన పై పనికి ఫారములో సీలు టెండర్లు తీసుకొనబడును.

టెండరు డాక్యుమెంట్లుఖరీదు రూ. 20-60
టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేది 27-4-1967.
టెండరుధరావతు రుసుము రూ. 6000/-

బి. సత్యనారాయణ,
సూపరింటెండెంటు ఇంజనీరు - నెల్లూరు.

## రాజమండ్రి డి॥ ము॥ కోర్టులో

E. P. 546 of 66. So 322 of 65.
గొంటి సీతారత్నం —డిక్రీహోల్డరు.
పిల్లల అప్పయ్యమ్మవగైరా —ప్రతివాద్లు.

పై నెంబరున ప్రతివాద్లుతాలూకు రాజమండ్రి ఇన్నీసుపేటకు చేరిన వాకాయమ్మ పేటలోని నెం. 21/203 రు గల గది, వసారా, స్థలం 30-5-67 తేదిన పగలు 11 గం॥ లగాయతు పై కోర్టువారియెదుట బహిరంగమైన వేలము వేయబడును. కావలసినవారు పాడుకొనవచ్చును. ఇందుకు కావలసిన నమునాయిషీ మా ఆఫీసులో తెలుపబడునని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

—పి. వెంకటేశ్వరరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

## పసిరికలు - - కామెర్లు

భయపడపనిలేదు

•

డాక్టరు సి. రామయ్యంగారు.
రంగనాయకులపేట—నెల్లూరు

★★ జమీన్‌రైతు ★★

శ్రీ ప్లవంగ చైత్ర శుద్ధ ద్వాదశి ★ శుక్రవారం 21-4-1967

# పోలీస్ తిరుగుబాటు

దేశం పరిస్థితి ప్రమాదకర దశకు చేరిన దనుటకు ఢిల్లీ పోలీస్ తిరుగుబాటే తార్కాణం. ఇటీవల దేశంలోని వివిధ వర్గాలలో ప్రబలిన అరాజకపు ప్రవృత్తికి, నిర్భయ ప్రవర్తనకు పరాకాష్ఠ ఈ పోలీస్ తిరుగుబాటు. దేశంలోని ప్రతి పక్షాల బాధ్యతారహిత, స్వార్థ రాజకీయాల ప్రతిబింబమే ఈ పోలీస్‌తిరుగుబాటు. ఇది ఏమాత్రం మెత్తదనంగా, మొగమోటంగాని చూపదగదని పరిస్థితి అనన్నమైనదని ఈ తిరుగుబాటు తీవ్రంగా హెచ్చరిస్తున్నది.

పోలీస్ సిబ్బందికి సమస్యలున్నాయి; వారి కష్ట నిష్ఠురాలు వారి కున్నాయి. సానుభూతితో వాటిని పరిష్కరించవలసిన అవసరం కూడా వున్నది. కాని బెదరింపుతో, తిరుగుబాటుతో సాధించుకోవచ్చుననే దురభిప్రాయం వారిలో కలగడం; ప్రభుత్వంపట్ల, చట్టంపట్ల అవిధేయతతో, క్రమశిక్షణా రహితంగా వారు ప్రవర్తింగడం సహించరాని విషయం, క్షమార్హంకాని విషయం. చట్టధిక్కరణను యెదుర్కొవలసిన పోలీస్, శాంతిభద్రతలకు కాపాడవలసిన పోలీస్- చట్టధిక్కరణకు పూనుకోవడం, అశాంతి అలజడి చర్యలకు దిగడం విపరీతమైన విషయం. ఢిల్లీ పోలీస్ అనుసరించిన వైఖరి దేశాన్నంతటినీ ప్రమాదంలో ముంచే తీవ్రతరమైనది; దేశభద్రతను సవాల్‌చేసే మహోపద్రవకరమైనది. సకాలంలో, సముచితమైనవిధంగా దీనిని అణచివుండకపోతే, ఈబాధ్యం ఇతర చోట్లకు వ్యాపించివుండినా ఆశ్చర్యకరం కాదు.

ఢిల్లీ పోలీస్ సమస్యల పరిశీలనకు ఒక ప్రత్యేక సంఘం నియమింపబడివుంది. అది వాటిని పరిశీలిస్తున్నది ప్రభుత్వము, హోం మంత్రి ఆ సంఘనివేదిక అందగానే తగువిధంగా సహాయపడగలమని వాగ్దానంచేశారు. ఎన్నిచెప్పినా, ఏమిచేసినా ఢిల్లీ పోలీస్ వినిపించుకోకుండ మామూలు కార్మికులవలె వీధులలో పడింది; దౌర్జన్యంతో ప్రభుత్వాన్ని లొంగదీయుటకు ప్రయత్నించింది; చట్టధిక్కరణకు యితరులను జైళ్లకు పంపేవారు, తామే జైళ్లకుపోయి కూర్చోవలసి వచ్చింది. దాదాపు వెయ్యిమంది అరెస్టుగావింపబడినారు; ఢిల్లీలోని పోలీస్‌లందరూ నిరాయుధులు గావింపబడినారు. ఉద్రేకంగావుండిన పరిస్థితి ప్రశాంతించింది; తీవ్రతరమవుతుందనుకున్న తిరుగుబాటు అణగిపోయింది. ఈరోజు ఢిల్లీలోని పోలీస్‌స్టేషన్లన్నీ మామూలుగా పనిచేస్తున్నాయి; పరిస్థితి మామూలుగావుంది. హోం మంత్రి శ్రీ చవాణ్ సమయజ్ఞత, సమర్థతలు మరొకసారి రుజువయ్యాయి. అది సంతోషదాయకం.

ఢిల్లీ పోలీస్ తిరుగుబాటు వెనుక కొన్ని ప్రతిపక్షాల అదృశ్యహస్తం వున్నది ఉభయ కమ్యూనిస్టుపార్టీలు, లోహియాగారి సంయుక్త సోషలిస్టుపార్టీ, నాం నిషానీలేని మరోపార్టీ బహిరంగంగానే ఈ తిరుగుబాటును సమర్థిస్తున్నాయి; వారిపట్ల సానుభూతిగా 22 తేది హర్తాళ్ పిలుపునుగూడా ఇచ్చాయి. ప్రతిపక్షాల ధోరణి దినదినానికి శృతిమించి పోతున్నది. మంచిచెడు విచక్షణ వారిలో నశించింది. బాధ్యతనేది పూర్తిగా లేకుండానే పోయింది. కేవలం కాంగ్రెస్‌మీద గుడ్డిద్వేషంతో అస్తవ్యస్తంగా, అనాలోచితంగా, అరాజకంగా వ్యవహరిస్తున్నారు. దేశంపేరుతో, ప్రజలపేరుతో దేశద్రోహకరంగా, ప్రజాశ్రేయానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఈనాడు దేశంలో పరిపాలనా బాధ్యతలు నిర్వహిస్తున్నపార్టీ కాంగ్రెస్ ఒక్కటేకాదు; ఇప్పుడు ఢిల్లీపోలీస్ తిరుగుబాటును సమర్థిస్తున్న పార్టీలుకూడా కొన్నిరాష్ట్రాలలో అధికారంలోవున్నవి. పోలీస్‌లో క్రమశిక్షణావశ్యకత, పోలీస్ విధేయ వర్తనావశ్యకత కాంగ్రెస్ అధికారంలోవున్న రాష్ట్రాలలోనేగాదు, అది కమ్యూనిస్టు పార్టీగాని-సోషలిస్టుపార్టీకాని, ఏపార్టీ అధికారంలోవున్న రాష్ట్రంలోకూడా అవసరమే. ఒకచోట తిరుగుబాటుకు ప్రోత్సహిస్తే, ఇంకోచోట అది ప్రతిబింబించకుండాపోదు. ఆ విపరీత మనస్తత్వం నాటుకోవాలేగాని, దానికి కాంగ్రెస్-కాంగ్రేసేతర రాష్ట్రాల తారతమ్యం వుండదు. ప్రభుత్వోద్యోగులలో, పోలీస్ వంటి అత్యవసరశాఖలలో క్రమశిక్షణను కాపాడవలసిన బాధ్యత కాంగ్రెస్ ముఖ్యమంత్రికి ఎంత వుంటుందో, కమ్యూనిస్టు ముఖ్యమంత్రికీ అంతే. కాకుంటే తాము అధికారంలోవున్న రాష్ట్రాలతో సహా, తాము అధికారాన్ని కోల్పోవలసి వచ్చినా, అరాజకాన్ని సృష్టించి, దానినుండి లాభపడజూస్తే తప్ప, మరొకవిధంగా వ్యవహరించే వీలుండదు. కేరళ, బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్ వగైరా రాష్ట్రాలలో కమ్యూనిస్టులు సోషలిస్టులు రాజ్యం చేస్తున్నారు. పోలీస్ సమస్య ఢిల్లీలో ఎంతో, ఈ రాష్ట్రాలలోకూడా అంతే. ఈ రాష్ట్రాలలో పోలీస్‌గాని, లేక మరే యితర ప్రభుత్వోద్యోగులుగాని తిరుగుబాటుచేస్తే ఈ పార్టీలు ఈ వైఖరినే అవలంబిస్తాయా? ఎన్నటికీ అనుసరించలేవు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదలించడం, భారత రాజధానిని కల్లోలితం చేయడం వీరి సంకల్పం. ఇంత బాధ్యతారహితంగా, ఇంత ఆత్మవిధ్వంసకంగా, ఇంత దేశద్రోహకరంగా వ్యవహరిస్తున్నపార్టీలు ప్రజలకు ఏమాత్రం మేలుచేయగలుగుతాయో యోచించాలె. స్వార్థ రాజకీయాలకోసం స్వీయ అధికారంకోసం దేశాన్ని అంధకారంలో ముంచజూచేపార్టీలు, ప్రజాహితాన్ని ఏమాత్రం కోరుతాయో ఆలోచించాలె. కాంగ్రెసేతరపార్టీలు, అందులో ప్రత్యేకంగా కొన్నిపార్టీలు అనుసరిస్తున్న ఈ అరాజకవైఖరి ఎక్కడకు దారితీస్తుందో, దేశశాంతికేగాదు దేశభద్రతకు యెలాంటిముప్పు తెచ్చిపెడుతుందో ప్రజలు గ్రహించడం అవసరం. దేశహితాన్ని, ప్రజాశ్రేయాన్ని కోరేవారెవరూ తలెత్తుతున్న ఈ అనారోగ్యకర, దుస్సంప్రదాయక పోకడలనుచూస్తూ సహించి, వూరుకోగూడదు. వీటిని తుదముట్టించుటకు, యీ దుష్టశక్తులబారినుండి దేశాన్ని కాపాడుకొనుటకు శక్తివంచనలేకుండా ఎవరిధర్మాన్ని వారు నిర్వర్తించవలసివుంది. ఢిల్లీ పోలీస్ తిరుగుబాటు వెనుకవున్న రాజకీయశక్తులను వీరి నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వం శిక్షించవలసివుంది. ముందుముందు ఎక్కడా యిలాంటి పరిస్థితి కలుగకుండా అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం.

# నెల్లూరు వార్తావళి

విమర్శకుడు

## జి. ప. లో ముఠా రాజకీయగాలులు

20 తేది జిల్లాపరిషత్తు సమావేశం. కొత్త సభ్యుల ప్రమాణస్వీకారం; కొత్త పంచాయతీరాజ్యం మంత్రి శ్రీ తోట రామస్వామిగారికిసన్మానం—నాటికార్యక్రమాలు. ఈ కార్యక్రమాలమధ్య కాస్త ముఠా రాజకీయగాలులు వీచాయి.

ఛేర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి మంత్రిగారికి ఒక సన్మానపత్రాన్ని సమర్పిస్తూ, పరిషత్తు ఆర్థికదుస్థితిని వివరిస్తూ సహాయాన్ని అర్థించారు. మైనర్ యిరిగేషన్ ఇన్వెస్టిగేషన్ సబ్‌డివిజన్ రద్దును విరమించవలసిందిగా విజ్ఞప్తిచేసారు. జి. ప. కార్యాలయ విస్తరణకు, ఆయుర్వేద వైద్యశాలల నిర్వహణకు సహాయపడవలసిందిగా కోరారు. మంత్రిగారు పరిషత్తు కోర్కెలను సానుభూతితో పరిశీలించగలనని హామీయిస్తూ; కాలగతిని గమనించి సత్వరిపాలనకు పూనుకోవలసిందిగా పంచాయతీరాజ్య సంస్థలను కోరారు.

తర్వాత ప్రారంభమైంది చిన్నరభస. మంత్రిగారి ప్రసంగానంతరం, వేమారెడ్డి రామచంద్రారెడ్డి-నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డిగారలు లేచి తాము మాట్లాడదలచుకున్నామన్నారు. ముందు చెప్పివుంటే అవకాశమిచ్చివుందునని, సమావేశంపూర్తి అయినతర్వాత అనుమతించలేనని ఛేర్మెన్ చెప్పారు. దానిమీద ఏవో జవాబులు. తర్వాత కుట్టులో శిక్షణ పొందినవారికి అర్హతా ప్రదానం ప్రారంభమైంది. శిక్షణ పొందిన ముగ్గురు మహిళలు మాలలతో వేదిక వద్దకు వచ్చారు. ఇంతలో శ్రీ హరిశ్చంద్రారెడ్డి ఏదో గుసగుసలాడడం, ముందువరుసలో కూర్చొనివుండిన పొదలకూరు సమితి అధ్యక్షుడు శ్రీ కాకాణి రఘునారెడ్డి పరిహాసంగా నవ్వడం జరిగిందట. అది సభా సాంప్రదాయంకాదని ఛేర్మెన్ మందలించాడట. సభా సాంప్రదాయ విరుద్ధంగా ప్రవర్తించే వారిని బయటకు పంపేహక్కు ఛేర్మెన్‌కు వున్నదిగదా అని శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారు అడిగారట. దానిమీద వాగ్వివాదం, ఘర్షణ. ఈ వివాదం మధ్యనే సమావేశం ముగింపు జరిగింది.

సమావేశానంతరం గొడవ జరిగినట్లుంది. పొన్నలూరు వీరరాఘవరెడ్డితో తగాదా పెట్టుకో బోవడం; వైస్ ఛేర్మెన్ శ్రీ కొండపనాయుణ్ణి కాపోలు నిలేసి "ఇది కోటకాదు..." అని చెప్పమనడం, ఇంకేదేదో పరుషంగా మాట్లాడడం జరిగిందట. తర్వాత మంత్రిని గెస్టుహౌస్‌లో తక్కవల్లులరెడ్డి- హరిశ్చంద్రారెడ్డి ప్రభృతులు కలుసుకొని, పరిషత్తు పాలనపై పిర్యాదు చేయడం జరిగిందట. తమ సమితులలోని ఆస్పత్రులకు మందులు సరఫరాచేయడం లేదని, బదలీల విషయంలో విచక్షణతో వ్యవహరిస్తున్నాడని పిర్యాదు చేసినట్లు తెలుస్తున్నది. దీని తర్వాత చంద్రశేఖరరెడ్డిగారు మంత్రిని మందుల డిపోవద్దకు తీసుకపోయి రికార్డుచూపి ఏఏ సమితినుంచి ఎప్పుడెప్పుడు ఇండెంట్లు వచ్చింది, వచ్చిన ఎన్నిరోజులకు మందులు పంపింది వివరించారట. ఇందుకూరుపేట సమితికి ఇండెంటు వచ్చిన పదిహేనురోజులకు, పొదలకూరు సమితికి ఇండెంటు వచ్చిన వారంరోజులకు మందులు పంపినట్లు దాఖలా వున్నదట పైగా వీళ్లు మందులు ఖరీదు చెల్లించకుండా

—కొరవ 7 వ పేజీలో



# 'డాక్టర్ రామ్' మరణం

డాక్టరు పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి మంగళవారం రాత్రి 10-30 గంటలకు తన గృహంలో హఠాత్తుగా ప్రశాంతంగా కన్నుమూశారు. ప్రతిభావంతుడైన డాక్టరుగా పేరుపొందిన రామచంద్రారెడ్డి అనేక సంవత్సరాలుగా అనేక వ్యాధులతో పీడింపబడుతూ, లెక్కలేకుండా తిరుగుతూ, ఆ వ్యాధులతోనే కడకు 52 వ ఏటనే మృతి చెందడం విదారకకరమైన విషయం. మధుమేహం, రక్తపోటు, మూత్రపిండపు బాధ....... ఒక్కటేమిటి, ప్రమాదకరమైన జబ్బులన్నీ వారిని ముట్టడించాయి. ఎన్నో వేలమంది రోగార్తులకు ఆరోగ్యాన్ని ప్రసాదించిన డాక్టరు రామచంద్రారెడ్డి తన ఆరోగ్యాన్ని దక్కబరచుకోలేకపోయారు.

1958 లో ఒకసారి, 1965 లో ఒకసారి రష్యాకుపోయి చికిత్సపొందివచ్చారు. 1958 లో పోయినప్పుడు ఆరుమాసాలలోనే చనిపోతాడని రష్యన్ డాక్టర్లు చెప్పారట. రెండుమూడేళ్ళ తర్వాత ఆ విషయాన్ని ఒక బహిరంగ సభలో చెప్తూ, రష్యన్ డాక్టర్లను ఒకవిధంగా వ్యంగ్యంగా మాట్లాడారు డాక్టరు రామచంద్రారెడ్డి. తాను రోగినని ఏనాడూ అనుకునేవాడు కాదు; రోగిగా కనపడేవాడూ కాదు. అంత నిర్భయం, అంత ఆత్మవిశ్వాసంవుండినది. అందువల్లే మృత్యువు ఇంతకాలం ఆయనను సమీపించలేకపోయింది. రామచంద్రారెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. మద్రాసు, హార్లీస్ కాంటెల, నెల్లూరు కాన్వెంట్ స్కూల్సులో చదువుతున్నారు.

డాక్టరు రామచంద్రారెడ్డి కమ్యూనిస్టు, అందులో లెఫ్టుకమ్యూనిస్టు. డాక్టరుగా, రాజకీయవాదిగాకూడా పేదలపాలిట పెన్నిధిగా పేరుపొందాడు; వారి అభిమానాన్ని అంతగా చూరగొన్నాడు. వైద్యవృత్తి రామచంద్రారెడ్డిగారి రాజకీయాలకు అలంబనగా వుండినది. రామచంద్రారెడ్డిగారు, రామచంద్రారెడ్డిగారి వైద్యశాల నెల్లూరులో లెఫ్టు కమ్యూనిస్టులకు ఒక కేంద్రం. డాక్టర్ రామ్ కేవలం కమ్యూనిస్టే కాదు, డాక్టరేకాదు, ఒక కళాభిమాని, ఆధ్యాత్మికజీవి, పుణ్యమతిలి వైవిధ్యంగల విభిన్నమైన ప్రవృత్తిగల వ్యక్తిత్వం రామచంద్రారెడ్డిగారిది. సన్నిహితులకు, అభిమానులకు రామచంద్రారెడ్డి ఒకయోగి; ఇతరులకు, ఒక 'క్రాక్'. ఎవరు ఎన్నన్నా, ఎవరు

—కొరవ 7 వ పేజీలో

••• వారం....వారం.... •••

# అయితే గియితే వ్యవహారం

## రాష్ట్రపతి ఎన్నికప్రభావం ఎట్లావుంటుందో?

కోకా వారి అభ్యర్థిత్వంలో ఒక గొప్ప ధర్మసూత్రం వర్ధిపడింది. నిజంగా యిది గోరంత; కాని, దానిని కొండంత చేసినారు.

న్యాయమూర్తులు తమ పదవీకాలానంతరం అనేక పదవులలో (ప్రభుత్వ కార్యనిర్వహణకు సంబంధించిన పదవులలో) ప్రవేశించడం కద్దు. అదిలోకసమ్మతమైన వ్యవహారం. ఐతే ఆ పదవులు వారి యోగ్యతకు తగినవిగా వుంటవి.

కోకావారు పోటీచేసే పదవి సాధారణ కార్యనిర్వహణకు సంబంధించినదికాదు. దేశంలోని ప్రభుత్వ కార్యకలాపానికంతా మూలమైన అధికారపదవిని కోకా వారు చేపట్టగలరు-నెగ్గితే. ఒకరి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడిన పదవికాదది. కాబంటే కొందరినిఅడిగి, వారి సలహా ప్రకారం చేయవలసివుంటుంది. రాజ్యాంగం మారితే ఆ అడగడంలో కూడా మార్పు వస్తుంది. (మేమిదివరకు అట్టి మార్పునే కోరినాము. ఆ మార్పురానిదే ప్రెసిడెంట్ పదవి అనవసరమనికూడా సూచించి వుంటిమి. కాని, యిప్పటి పరిస్థితిలో ఉదయించిన సమస్యకు పరిమితమై వున్నదీ మా విమర్శ).

అందువలన, పదవిని విరమించి, కోకావారు రాజకీయ పక్షాలతో సంప్రదించి వుంటే బాగా వుండేదని కొందరు పరిశీలకుల వాదం.

తాము పదవిలో వుండగా స్వయంగా కోకావారు పోటీ తలపెట్టలేదు గనుకనూ, రాజకీయపక్షాల విజ్ఞప్తి తమకు అందిన తర్వాతనే తామందుకంగీకరించి, తక్షణమే రాజీనామా కోకావారిచ్చారు గనుకనూ, దోషం ఏమీ జరగలేదని ఆ పరిశీలకుల వాదానికి సమాధానం వచ్చింది.

దేశంలో కాంగ్రెస్ అభ్యర్థిపట్ల గొప్ప ఉత్సాహం కనిపించదు. ఐతే, అతడికంటే ప్రత్యర్థి గొప్పవాడా దేశసేవ విషయంలో? అనే విషయం అతడికి అనుకూలంగా వున్నది. తనపదవి యొక్క ప్రస్తుతస్థాయి ప్రత్యర్థికి అనుకూలంగా వున్నది.

కాంగ్రెస్ అభ్యర్థి గెల్వకపోతే, ప్రధానమంత్రి రాజీనామా యివ్వక తప్పదు. అందువలన, యింతలో పార్లమెంటుకు మళ్లీ ఎన్నికలు వద్దనుకునేవారంతా ప్రధానమంత్రికి తోడ్పడవలెను.

ప్రధానమంత్రి వైదొలగితే, కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతిపక్షాలింకా సంసిద్ధం కాలేదు. దీర్ఘదర్శియైన రాజాజీ హితవు ఆ పక్షాలకు చెవికెక్కలేదు. ఇంత శీఘ్రంగా పరిస్థితి విషమిస్తుందని వారనుకోలేదు కాబోలు! అటువంటప్పుడు కొత్తగా ఎన్నికలు రాక తప్పవుగదా!



రాష్ట్రపతి ఎన్నిక
ప్రధానిత్వానికే పరీక్ష!

ఆఎన్నికల ప్రభావం ఎట్లావుంటుందో?

కాని, ఇదంతా అయితే-గియితే వ్యవహారమనుకోండి. ఇందిరాగాంధి సంకల్పం గట్టిదైవుండి, దేశానికి కొంతకాలంపాటు స్థిరమైన కేంద్రం దేశానికి లభించడం అందరం కోరుకోవలసిన అంశం.

• • •

ఈ సందర్భంలో కామరాజ్-దేశాయ్ బృందం, ఇందిరా-చవాన్ బృందం మధ్య గల్గిన చీలిక దేశమంతా మ్రోగిపోయింది. ఇంతవరకు ఆ మహాసంస్థలో దూరిన కొత్తరకం కావడు దిల్లర దేవుళ్లకు మధ్య పదవులకోసం ప్రాకులాటలు వచ్చి, కాంగ్రెస్ భ్రష్టుపట్టిన సంగతి మనమందరమెరుగుదుము. ప్రస్తుతం పాతకాంగ్రెస్ పెద్ద దేవుళ్లలోనే అతి ముఖ్యమైన విషయాలలో చీలికలు వచ్చినవి. దీని ప్రభావం ఏమవుతుందో?

డీవాల్యుయేషన్ వంటి అంశంలో కామరాజ్, దేశాయ్ ఉభయులు మరొక పాత ఆర్థికమంత్రి (టి. టి. కె) తో సహా భేదాభిప్రాయాలను వెల్లడించారు. ఇప్పటి రాష్ట్రపతి ఎన్నికలో (ఇంతకంటె ముఖ్యమైన అంశం వున్నదా?) వారి అభిప్రాయాలేమిటో స్పష్టమైనవి.

కాంగ్రెస్ నాయకత్వం భవిష్యత్తులో ఏ దిశకు మొగ్గుతుంది? సోషలిస్టు శక్తుల వైపుకు మొగ్గుతుందా? లేక స్వతంత్ర తత్వంవైపుకు మొగ్గుతుందా? అంతస్పష్టంగా ఆ దిశలు నిర్ణయం అయ్యేట్లు కన్పించదు. కరిగిపోయేదాకా అది కలగా పులగంగానే వుంటుంది.

ఈ కలగా పులగాన్ని మరొక కలగా పులగమే ఎదిరిస్తున్నది. ఎక్కడి స్వతంత్ర, ఎక్కడి లోహియాపార్టీ, ఎక్కడి నంబూద్రిపాద్‌పార్టీ? ఇంతమంది కలిసి ఒక కార్యక్రమం ఉమ్మడిగా తయారు చేసుకోవలెను.

కావున, ప్రాజ్ఞుల అభిప్రాయమేమనగా రెండు కలగా పులగాలు కలిసి వుమ్మడి తయారీ ఒకటిచేస్తే ఒక జాతీయ ప్రభుత్వానికి సమానమైన దానిని నిర్మాణం చేయరాదా?

• • •

నిజానికి ఈ సమయంలో మనం గాంధీజీ రంగమార్తాండుడై వెల్గబోవు సమయానికి మన స్వాతంత్ర్యోద్యమ చరి

—కొరవ 6 వ పేజీలో

క్రీడారంగం

# క్రికెట్ లీగ్ టోర్నమెంట్లు

కొన్నికొన్నిపట్టణాల్లో వీధిలోపట్టినా స్కూలుపిల్లలు కర్రకొయ్యట్లు పట్టుకొని ఏదో స్తంభ్భమాదిరిపెట్టుకొని క్రికెట్ ప్రాక్టీసు చేస్తుంటారు. నెల్లూరు పేరుకు పట్టణమే అయినా ఎప్పుడైనా క్రికెట్ ఆడుతున్న దృశ్యం కనపడుతుందా అంటే లేదని చెప్పవల్సివుంటుంది.

ఆ అరుదైన దృశ్యం మొన్నిమధ్యన తటస్థపడింది. నెల్లూరుజిల్లా క్రికెట్ అసోసియేషన్‌వారు లీగ్ పద్ధతిపై నెల్లూరులో క్రికెట్ టోర్నమెంట్సు నిర్వహించారు. మొన్నటి ఆదివారంరోజు గెల్చిన టీములకు బహుమతిప్రదానోత్సవంకూడా జరిగింది.

ఇందులో మొత్తం 5 టీములదాకా పాల్గొన్నాయి-(నెల్లూరు యునైటెడ్ క్రికెట్ క్లబ్బు, వి. ఆర్. కాలేజి, టౌన్‌స్కూల్సు టీము, గవర్నమెంటు పాలిటెక్నిక్, ప్రెండ్సు క్రికెట్ అసోసియేషన్) వీటిలో నెల్లూరు యునైటెడ్ క్రికెట్‌క్లబ్బు ఛాంపియన్‌షిప్పు గెల్చుకొన్నది. వి. ఆర్. కాలేజి టీము రెండవదిగా వచ్చింది. ప్రెండ్సు టీము మూడవది. స్కూల్సుటీమునుగూర్చి ప్రత్యేకంగా చెప్పవలసిన విషయం-తమంతటతామే చందాలువేసుకొని కుర్రవాళ్ళు వుత్సాహవంతంగా పోటీలో పాల్గొని మూడవస్థానాన్ని సంపాదించుకోవడం. ప్రతిస్కూలులోను గేమ్సుఫీజు, వగైరాలున్నా వాటినుండి వీరికే సౌకర్యం లభించకపోయినా ఆడారు. తగినంత ప్రోత్సాహం, పరికరాలు మొదలైనవి వుంటే ఎంతైనా అభివృద్ధిలోకి రాతగిన టీము అనిపించింది.

ఇందులో విజేతలకుయిచ్చిన రోలింగ్ షీల్డులు, కప్పులు పట్టణంలోని సంస్థలు, వ్యక్తులు వుదారంగా బహూకరించినవి. ఛాంపియన్‌షిప్పుషీల్డు నెల్లూరు లయన్సు క్లబ్బువారిద్వారు-షుమారు రూ. 250 లు విలువచేసేషీల్డు కొత్తపద్ధతిలో చూడ్డానికి అందంగావుంది. రెండవస్థానానికి స్వర్గీయ

—కొరవ 6 వ పేజీలో

# లోకవృత్తం

లోకసంచారి

## ★ పీత్‌నాం-అన్నంతా జరిగింది!
## ★ దేశభక్తి భావోద్రేక రాహిత్యం-ప్రస్తుతానికి దీనితోనే కాలక్షేపం!
## ★ మనవృద్ధి రక్షణలు అలీనానికను గుణంగా వుండాలనడం పొరపాటు

వీత్‌నాం విషయంలో మేమన్నంతా కాలేదా?ఐరాసకార్యదర్శి పరిష్కారమార్గాన్ని అమెరికా వెంటనే ఆమోదించిందిగనుక, ఎదటిపక్షం తిరస్కరిస్తుందనే భీతిని మేము వెల్లడించిన విషయం పాఠకులకు విదితమే గదా!

ఉత్తర వీత్‌నాం యివ్వదనడం యేమంటే - థాంట్ ఛాయ్ కేవలం అమెరికా వాణి!

మరి ఇన్నాళ్ళా థాంట్ వృద్ధిపరచుకున్న ఆత్మవిశ్వాసం వికారణ.వల్ల జరిందినదో? ఇప్పుడైతే అప్రాంతాన 'శాంతికి అవకాశాలు చాలా తక్కువ' అని ఆయన ప్రకటించాడు.

కాని, శాంతిప్రయత్నానికి ఆయన తోడ్పడినందుకు మనం చక్కగా బహూకరించి పంపినాము. నెహ్రూ అవార్డు దొరికిందాయనకు.

లెనిన్ అవార్డుపొందిన శాంతిప్రియుల కంటె మిక్కిలిగా థాంట్ ఛాయ్ ఆనందించి వుంటాడు.

• • •

ఐరాస కార్యదర్శికి వీత్‌నాం విషయమై ఆందోళ వుండడం సహజమే. కాని అతడికంటె పదివేలరెట్లు ఆందోళన మన నాయకులకు కలిగింది. ఆయన ఢిల్లీ వచ్చినప్పుడు ఎక్కువ సమయం దానివిషయమే చర్చిందాము.

జయప్రకాశనారాయణ మాత్రం టిబెట్ విషయమై ప్రస్తావించినాడు. ఈ సమయంలో అన్నిటికంటె ముఖ్యవిషయం మనకదిగాదా?

టిబెట్‌లో మనం ఏమి చేయవలెననేది మన ప్రభుత్వం-ప్రతిపక్షాలు యింతవరకు కలిసి మాట్లాడుకోలేదు.

మరొకదేశంలో యిటువంటి విషయంలో యింత జాప్యం జరుగుతుందా?

పాకిస్థాన్‌తో, చైనాతో సంప్రతింపులకుదిగి, ఆ దేశాలతో వైరం మానుకునేందుకు యత్నించవలెనని మనకు సలహా యిచ్చేవారికిమాత్రం లోటులేదు.

20 ఏండ్ల స్వాతంత్ర్యానిర్థి తర్వాత దేశంలో పొంగిపొరలే దేశభక్తి భావోద్రేకంలేనికారణం?

మన నాయకులు శిక్షణపొందినవిధమే దానికి హేతువు కావచ్చును.

ఈ విషయం గమనించిన యీ తరం, ముందుతరాలవారు ఏంచేయబోతారు?

మననాయకులంటే ఒకపక్షపునాయకులనుగురించికాదు మేము ప్రస్తావించినది; రమారమి అన్నిపక్షాల నాయకులకూ అది వర్తిస్తుంది.

ఒకపక్షంలో యీ భావోద్రేకం బాగా వున్నదిగాని, దానికి జాతీయముద్ర ఇంకా పూర్తిగా పడనందున, దానిని ఒక విపరీత ధోరణిగానే చిత్రించడం జరుగుతున్నది.

—కొరవ 8 వ పేజీలో


# ఇండో కమెర్షియల్ కార్పొరేషన్

(రిజిష్టర్డు)

17/55, ట్రంకురోడ్డు—నెల్లూరు.

హిందూదేశములో
ఒక పెద్ద చిట్‌ఫండు వ్యవస్థాపకులు

పై సంస్థను నెల్లూరులో ఈ నెల 26 తేది ప్రారంభిస్తున్నామని తెలుపుటకు సంతోషముగ నున్నది.

దినమంతయుగాని, లేక కొంత సమయమును ఉపయోగించిగాని, యీ సంస్థతరపున, మంచి జీతముమీద పనిచేయుటకు పురుషులు — స్త్రీలును కావలెను.

అర్జీలు మేనేజరుకు యివ్వండి.

# వనితావేదిక

## స్త్రీ కోరేది ఏముంది?

### భర్తనుండి కాస్త సానుభూతి- వీలుంటే ఒక చిన్న పొగడ్త! ఈమాత్రంవుంటే ఎంతపనైనా సంతోషంగా చేస్తుంది!

"ఏమిటోగోల! నిద్ర లేచినది మొదలు రాత్రి పడుకోబోయేవరకూ పిల్లలను అరుస్తూనేవుంటావు. తల నొప్పివస్తూవుంది. ఒకటేరచ్చ. ఆమాత్రం పిల్లలను నెమ్మదా యించుకోవటంకూడా చేత కాదు. మళ్లీ స్త్రీజన్మ. ఈ ఇంట్లో వుండేకంటే ఆఫీసే నయం" -అంటూ అపర దుర్వాసునిలా శపిస్తున్నాడు ఆ పురుషుడు.

"అవును, నన్ను చూస్తేనే అలాగని పిస్తుంది మీకు. నా కర్మ. పిల్లలు, నేను మాట్లాడితేనే గోలగావుంటుంది. మీరు ఒక్కరోజు ఈ బాధ్యతవహిస్తే ఈ గోల మీకర్థమౌతుంది. హాయిగా అన్నీ అమర్చి పెడితే, రేడియోవిని, పేపరుచదువుకొని, ఆఫీసుకెళ్ళే మీకు ఈలాంటి విషయాలెలా తెలుస్తాయి? ఇంట్లో చాకిరితోను, పిల్లల తోను, ఆఫీసుటైమ్‌కు వంట కాదేమోననే నా బాధ అర్థంచేసుకొనేదెవరు? విసుక్కో వటం, తిట్టుకోవడంతప్ప మీరు మమ్మల్ని చూచి సంతోషపడేదెప్పుడు? నిజమే, ఈ పని. ఆడదానిబాధలు కష్టుకొన్న పురుషుడు అర్థంచేసుకొని సానుభూతిచూపితేనే గాని శాంతి, ఆనందం లభించవు. "అయ్యగారికి కాఫీ, స్నానం, ఆఫీసుకెళ్ళే వేళకి భోజనం వివేళకది కావాలికదా! పెద్ద పిల్లల్ని స్కూలుకు తయారు చేయాలి. చిన్న పిల్లలు పెద్దపిల్లలదగ్గరికెళ్లితే పుస్తకాలు చింపారనిగోల. తండ్రిదగ్గరకెళ్లనుభయం. వంటింట్లోచేరి నానా గోలా చేస్తారు. విసుక్కొంటే, కొట్టడితే యేడ్పులు. అపైన మావారి విమర్శలు. ఏంచేయాలో చెప్పండి. కాస్త ఏ పనిలోనో వున్నప్పుడు వారు పిల్లల్ని దగ్గరవుంచుకోవచ్చుకదా. కాస్త సరదాగా పలకరిస్తేనో, కథలు చెబితేనో పిల్లలు దగ్గరికి వస్తారుకదా? అంతే కాని పురుషుని ఇల్లు చిమ్మమని, గిన్నెలు కడగమని, వంటచేయమని ఏ స్త్రీయైనా అంటుందా? పోనీ. పిల్లలు గోలచేస్తే వాళ్లని కొట్టకుండా కోప్పడకుండా ఏలా జరుగుతుంది? అంతమాత్రానికే స్త్రీత్వాన్ని విమర్శించడమా? అయినా ఇంతమంది పిల్లలు మనకొద్దు అంటే విని

**శ్రీమతి రేబాల దమయంతిదేవి**

అడిజన్మకు ఇంతేలెండి" అని ఆ స్త్రీ జవాబు.

"అవునవును బాగాచెప్పేవే. ఆఫీసు పనికాక మగవాళ్లిక వంటకూడాచేస్తే పాపం మీ ఆడవాళ్లంతా తిని కూర్చొని రాణీల్లా కబుర్లాడుకుంటారా? అయినా మహాతెలిసినట్లు ఆఫీసుపనిఅంటూ అంత తేలిగ్గా మాట్లాడుతున్నావే! అయినా నన్ను ఇల్లువూడ్చమంటావా? ఈమాత్రం ఇంటిని చక్కదిద్దుకోను చేతకాకపోతేసరి. సిగ్గన్నాలేదు, వెధవ వాగుడూ నీవూను, ఆ ప్రక్కింటివారాలోని అమ్మాయినిచూడు ఎంతచక్కగావుద్యోగంచేస్తూకూడాఇంటిని ఎంతపొందికగా వుంచుకొంటుందో, చేతగాకపోతేసరి" అంటూ కొట్టడం మినహా హుంకరించాడు ఆ గృహస్థు.

ఇంతలో ఓ పిల్లాడు అమ్మ కొట్టిందని ఏడుస్తూవచ్చాడు. నోర్మూసుకోరా వెధవా అంటూ వాణ్ణినెట్టి లేచి వెళ్లబోతూ తను త్రాగిన కాఫీగ్లాసు కాలికితగిలి దొర్లి అడుగు మండిన కాఫీ ఒలికిపోయినా నిర్లక్ష్యంగా పేపరెత్తుకొని వరండాలోనికివెళ్లి ఈజీచేర్లో కూర్లబడ్డాడు, లేదీ వెధవకొంప అంటూను.

ఈలా వారానికి రెండుమూడు పర్యాయాలైనా ఆ ఇంట్లో గొడవపడుతుంటారు. ఇది ఇరుగుపొరుగుకూ పక్క వాటావాళ్లకీ తెలిసిన విషయమే. అప్పుడప్పుడూ మేము నలుగురమూ కలిసినప్పుడు ఒకొక్కరి కష్టసుఖాలు తలపోసుకోవటం అలవాటు. అదో ఉపశాంతి.

పిచ్చిగా ఉపవాసాలుండటం, దిగులుగా యోచించటం, ఏలాకీగా లేకపోవటం చూచి కదిపాము ఓరోజున. జరిగిన గొడవనుగూర్చి ఎంతో ఆవేదనతో అంది మొదటిపాప పుట్టినప్పటినుండి అలవాటే కాని ఒక్కోమారుఅనిపిస్తూంది స్త్రీని పురుషుడు అర్థంచేసుకొను ప్రయత్నించడేమో పించుకోరు. ఆ పిల్లలదగ్గరే నన్ను లోకువగా మాట్లాడతారు. పోనీ పిల్లల్నయినా అభిమానంగా చూస్తారా అంటే అదీలేదు. కోపమొచ్చినప్పుడు చేతికి అందుబాటులో ఏదివుంటే అది వాళ్లనెత్తిన దిమ్మరిస్తారు. వారికోపం చూస్తేనే అందరం హడలిపోతాము. ఇదంతా నాదురదృష్టం. నేను ఎందుకు పుట్టానా అనిపిస్తూంది." అని గ్రుడ్లనీరు నింపింది.

ఆమె కన్నీరు మా అందరికి బాధ కలిగించినది. 5 గురు పిల్లలు-10, 8, 6, 4, 2 సం॥ పిల్లలు. వాళ్లపనివాళ్లు చేసుకోలేని చిన్నపిల్లలు. పిల్లలుచాలమొర్రో,మీరు అపరేషన్ చేసుకోకపోతేపోయారు, నేను చేసుకొంటాను అంటే వినరు. నీవు మంచమెక్కితే యిచ్చట చేసేవారెవరూలేరు అంటారు. వాదిస్తే మహానేర్పావులే అంటూ రంకెవేస్తారు. ప్రతిపనికి వంక పెట్టి అప్రయోజకురాలని యిల్లు చక్కదిద్దుకోలేనిదానవంటూ తిడతావుంటారు.

స్త్రీ బాధని తన సంసారపు కష్టసుఖాలనూ అర్థంచేసుకోలేని ఆ పురుషునిచూచి ఏ స్త్రీమాత్రం ఏంచేస్తుంది?

పురుషులంతా అలావుంటారనికాదు. కొంతమందిమాత్రం అంతే.

కాస్త యింటికి కావల్సిన కూరలు వెచ్చాలు తెచ్చివ్వడం, భార్య పని హడావిడిలో వున్నప్పుడు పిల్లల్ని కాస్త పలుకరించడం, లేక చదివించడం మొదలైనవి చేస్తే యెంత బాగుంటుంది?

భార్యే బ్రష్‌లో పేస్టువేయాలి, స్నానానికినీళ్లుతోడాలి, మంచంలోకి కాఫీ అందించాలి, అగ్గాము అవిడే తీయాలి, గడ్డం చేసుకోను రేజరు నీళ్ళు ఆమె ఇందివ్వాలి,

—కొరవ 6 వ పేజీలో



ఇది సంకరయుగంకదా! పైరువంటలలో ఈ సంకరజాతి అద్భుతమైన ఫలితాలనిస్తున్నది. కొద్దికాలంలో అద్భుతంగా పెరిగి విశేషమైన ఫలితాన్నిచ్చి రైతుకు ఆశ్చర్యాన్ని ఆనందాన్ని కల్గిస్తున్నాయి. సంకరజాతిపైరు, నజ్జ, జొన్నవలెనే మొక్కజొన్నలో కూడా సంకరజాతివచ్చింది. మైసూరురాష్ట్రంలోని ఒక రైతుపొలంలో పెద్దదిగావున్న ఒకమొక్కజొన్నకంకిని పరిశీలిస్తున్నాడు. ఒక విస్తరణాధికారి. ఈ మొక్కజొన్న బహురుచికరంగా కూడా వున్నదట.

## మంత్రివర్గ విస్తరణ-శాఖల పంపకం; ధాన్య సేకరణ-రాజు, తిమ్మారెడ్డి విభేదాలను ఎట్లా పరిష్కరిస్తారో? - రిట్రెంచిమెంటు, ఒక వుద్యోగి విమర్శ-మైకా కార్మికులకు కల్పించే సౌకర్యాలను పలక కార్మికులకుగూడా కల్గించాలె-కరెంటు బాధలు-సమితి ఉద్యోగుల, ఉపాధ్యాయుల గోడు

### విస్తరింపబడిన మంత్రివర్గము

కొత్తమంత్రులతోకల్పి మంత్రివర్గంలో యిప్పుడు మొత్తం 18 మంది వున్నారు. ఇంత పెద్ద మంత్రివర్గం అదివరకెన్నడూ మనరాష్ట్రంలో లేదు. వీరంతా యేవిధంగా పరిపాలన పటిష్టంగాజరగడానికి తోడ్పడుతారో ఆ బ్రహ్మానందరెడ్డిగారికే తెలియాలి. పైగా వీరికిచ్చిన శాఖలనుచూస్తే వీరంతా పటిష్టమైనవిధంగాను, నూతన భావాలతోను పరిపాలనానిర్వహణకు తోడ్పడుతారని చెప్పలేము.

పదిహేడుమంది సహచరులున్నా ఆర్థికశాఖ, రవాణా, భారీపరిశ్రమలు, భారీ ప్రాజెక్టులు, సాధారణ పరిపాలన, ఇప్పుడు కొత్తగా గిరిజనసంక్షేమం, లా అండ్ ఆర్డర్, విద్యుచ్ఛక్తి - వగైరా భారీ శాఖలన్నీ ముఖ్యమంత్రి తనవద్దనే వుంచుకొన్నాడు. అంటే వారిలో ఎవరూ వీటిని నిర్వహించగల సమర్థులులేరనా? ఒకవేళ వున్నా వారికి విద్యుత్, భారీప్రాజక్టులు వంటివియిస్తే ప్రమాదమనా? బ్రహ్మానందరెడ్డిగారు భావిస్తున్నదేమిటో అర్థంకావటం లేదు.

జైళ్లు, మద్యపానం, స్టాటిస్టిక్స్ (గణాంకశాఖ) వంటివి నిర్వహించడానికి వేర్వేరు మంత్రులను వేశారంటే, అది ప్రభుత్వం కొత్తగా పెద్దఆర్భాటంతో ప్రారంభించిన పొదుపుకు ఏ విధంగా అనుగుణమైనదో అర్థంకాదు.

70 సంవత్సరాల వయసులోవున్న అరిగె రామస్వామిని మంత్రిచేయడం ఎవరిని సంతృప్తి పరచడానికోమరి? మొత్తానికి తన అనుయాయుల్లో విద్యావంతులైన యువకులకు మళ్లీ అవకాశం లేకపోలేదనే ఆశను కల్గిస్తూవుండడాంకా?

హైదరాబాదు —ఒక పాఠకుడు

☘

### వి. బి. రాజు - తిమ్మారెడ్డి

మొదటి ముఖ్యమంత్రుల సమావేశం నుండి తిరిగివచ్చిన తర్వాత బ్రహ్మానంద రెడ్డిగారు ఎందువల్లనో సంతృప్తులుగా కనిపించారు. తాము కోరినట్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆహారమండలంగా కొనసాగుతుంది. ఐతే ఆరులక్షల టన్నుల బియ్యాన్ని సేకరించి యితర రాష్ట్రాలకు సరఫరా చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించవల్సి వచ్చింది.

ఇన్ని టన్నులబియ్యం సేకరణ చేయడం లెవీపద్ధతి లేకుండా సాధ్యమెట్లా అవుతుందో తెలియదు. లెవీ విధానానికి వ్యవసాయమంత్రి తిమ్మారెడ్డి పూర్తిగా వ్యతిరేకులు. రాష్ట్రానికి ప్రత్యేక ఆహార కార్పొరేషన్‌పెట్టి సేకరణ చేయాలని పట్టయి మంత్రి వి. బి. రాజు భావిస్తున్నారు. వీరిద్దరి విభేదాలను ముందు బ్రహ్మానందరెడ్డి యెట్లాపరిష్కరిస్తారోమరి?

హైదరాబాదు —ఒక పరిశీలకుడు

హర్యానా, పాండుచ్చేరి, ఉత్తరప్రదేశ్ ధోరణులను చూసిన తర్వాతకాని ఆయన కళ్లు తెరుచుకోలేకపోయారు. ఈవిషయాన్ని మీరు అదే సంపాదకీయంలో వివరణ సూచించారు. ఇది వారి రాజకీయ చతురతకు, రాజకీయపరిజ్ఞానానికి మచ్చుతునకగా అభినందించారు.

ఏ. సి. వలెనే ముఖ్యమంత్రి మొదట్నే మంత్రివర్గ సభ్యుల్ని ఎన్నుకొనే టప్పుడే ఏ. సి. ని మంత్రి చేసివుంటే అది మీరు

## జనవాణి

### ఎ. సి.-బ్రహ్మానందరెడ్డి

తామె టివారం మంత్రివర్గ విస్తరణపై మీరు వ్రాసిన సంపాదకీయంలోని కొన్ని వాక్యాలు వివాదాస్పదంగా వున్నవి. "బలంలేదనితెల్సి నాయకత్వానికి బ్రహ్మానందరెడ్డిగారి పేరును శ్రీ ఏ. సి. ప్రతిపాదించడంలోని ఔచిత్యంకంటే, బలంవుండి ఏ. సి. సుబ్బారెడ్డిగారికి మంత్రిత్వమిచ్చిన బ్రహ్మానందరెడ్డిగారి ఔదార్యం గొప్పదని మా అభిప్రాయం-" అని వ్రాశారుమీరు.

దీంతో నేను ఏకీభవించలేకున్నాను. బలంలేదని తెలిసిన వెంటనే శ్రీ ఏ. సి. అరమరికలు లేకుండా బ్రహ్మానందరెడ్డిగారి పేరును సూచించి సత్సంప్రదాయాన్నే ప్రవేశపెట్టారు; క్రమశిక్షణవున్న కాంగ్రెస్ వాదిగానే హోద్యతో వ్యవహరించారు. కాని ముఖ్యమంత్రి ముందు అట్లాచేయలేదే. చెప్పినట్లు వారి విశాల హృదయానికి గీటురాయిగా వుండేది. ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో కూలిపోతున్న కాంగ్రెస్‌వారి క్రమశిక్షణా రాహిత్యాలను చూసి ముఖ్యమంత్రిలో పొడసూపిన సంకీర్ణమైన భయవిహ్వలతనే మీరు వుదార స్వభావంగా చిత్రించడం హాస్య భాజనంగావుంది.

ఇక ప్రతిపక్షాలు అవకాశవాదాలతో కాంగ్రెసువారిని తమవైపు లాగేసుకొంటున్నారనికూడా వ్రాశారు. అది రాజకీయ వ్యాపారం. ఈ రాజకీయ వ్యాపారంలో యిన్నాళ్లూ కాంగ్రెస్‌వారే భాగస్తులుగా వుంటూవచ్చారు. ఇప్పుడీ పదరంగంలో ప్రతిపక్షాలకు చోటు లభించిందంటే ఆక్రోశ పడడ మెందుకు?

ఏమైనా యథార్థచిత్రణలకు వాసికెక్కిన 'జమీన్‌రైతు' ఈమధ్య పీర్రెడ్డి ఏ. సి. - బ్రహ్మానందరెడ్డి వర్గరాజకీయ సందర్భంలో పాక్షిక వ్యాఖ్యానప్రాయంగా లకు దిగడం మాటలొట్లకు బాధగానేవుంది. అది మంచిదికాదని మనవిచేస్తున్నాను.

మద్రాసు — వై. వెంకటేశ్వరరావు

☘

### ఉద్యోగులను రిట్రెంచి చేస్తే..?

ఏ ల్ల ల లే ని ఆంధ్రప్రదేశ్ ముఖ్య

—కొరవ 6 వ పేజీలో

# చిత్ర పరిశ్రమ—ఆంధ్రముఖ్యమంత్రి ఔదార్యం

### అవసరమైతే సినిమాలపై వినోదపుపన్ను తగ్గింపు: శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ—

సాధారణంగా ప్రభుత్వం పన్నులు వేయడం, హెచ్చించడమేగానీ తగ్గించడం జరగదు - ఎక్కడో, ఎప్పుడో అది సాధ్యం అయ్యే వ్యవహారం. అవసరమైతే వినోదపుపన్ను తగ్గించి, ఫిలింపరిశ్రమ అభివృద్ధికి దోహదం చేస్తానని ఒక ముఖ్యమంత్రి హామీ యివ్వడం ముదావహం. అదీ మన ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కావడం మనకు మరీసంతోషం.

ఆంధ్రప్రభుత్వం దీక్షతో ఫిలిం పరిశ్రమ మనుగడకు కృషిచేస్తున్నది. ఏ యితర రాష్ట్ర ప్రభుత్వం చేయనంతకృషి చేస్తున్నది. హైదరాబాదును సినీకేంద్రంగా చేసి, సినీనందనవనం చేయాలన్న తహతహ రాజకీయనాయకులలో, మంత్రులలో కలిగింది. అదే ఈ కృషికి మూలం.

హైదరాబాదుస్టేట్ ఫిలిం వాణిజ్య మండలి సమావేశాలలో శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రసంగిస్తూ ఫిలిం నిర్మాణంలోని సాధకబాధకాలను వివరించారు.

"ఫిల్ములను తీయడం చాలా కష్టమైన పని. ఎందరో ఈ పనిలో నాశనం అయినారు. అది నాకుతెలుసు. ప్రజలకు వినోదం కలిగించడం, విద్యావ్యాప్తి, ప్రబోధం సినిమాలలక్ష్యాలు. ఎన్నో ఇక్కట్లు ఎదుర్కొంటూ ఫిలిం పరిశ్రమ అభివృద్ధి సాధిస్తోంది. సినిమాలంటే నా కెలాటి ద్వేషం లేదు. తీరిక ఉంటే సినిమాలు చూడాలనే సరదా. సామాజికంగా, సాంఘికంగా ఫిల్ములు దోహదంచేస్తాయి. ప్రేక్షకుల మనస్సులపై ఫిల్ములు విపరీతంగా పని చేస్తాయి.

"అలాటి ఫిల్మపరిశ్రమ మనుగడకు అభివృద్ధికి ప్రభుత్వం సహకరించడం అవసరం, ధర్మంకూడా. అవసరమైతే వినోదపు పన్నులు తగ్గించడానికి కూడా ప్రభుత్వం వెనుకాడ నవసరంలేదు."

ఆ రోజున కుమారి హేమమాలిని నృత్యంచేసింది. గోష్ఠికి మంత్రి శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహించారు. శ్రీ బి. ఎన్. రెడ్డి, నాయిష్ బహదూర్, సి. ఎస్. రావు, మోహన్ షెగల్, అక్కినేని నాగేశ్వరరావు, కృష్ణన్, వాడియా, సత్యజిత్‌రాయ్, రాజసులోచన పాల్గొన్నారు. శ్రీ సుందర లాల్ నహతా, విజయభట్, ఆ ర్నాన్, మెయ్యప్పన్ తమ సందేశాలు పంపారు.

### ఆంధ్రలో ముడిఫిలింఫ్యాక్టరీ నిర్మాణసంకల్పం: శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ వివరణ

సహకార ప్రాతిపదికపై వెంటనే ఒక ముడిఫిలిం ఫ్యాక్టరీని ప్రారంభించడానికి ఆంధ్రప్రభుత్వం సంకల్పించిందట. మొన్న హైదరాబాదు జూబిలీమందిరంలో ఆలిండియా ఫిల్మ్ కన్వెన్షన్‌కు ప్రారంభోత్సవం చేస్తూ సమాచార, కార్మికమంత్రి శ్రీ లక్ష్మణ్ బాపూజీ ఈవిషయం వివరించారు.

కేంద్ర సమాచారమంత్రి శ్రీ షాతో సంప్రదింపులు జరిపామని, ముడిఫిలిం అవసరాలు తీర్చడానికై ఫ్యాక్టరీ నిర్మాణంలో కేంద్రం సహకరించనున్నదని అన్నారు. రాష్ట్రప్రభుత్వం స్వంతబాధ్యతపైనపూనుకుంటే కేంద్రం సహకరిస్తుంది. పరిశ్రమలోని ప్రముఖులు, ప్రభుత్వం కలిసి దీనిని వెంటనే ప్రారంభించాలి.

శ్రీ లక్ష్మణ్ బాపూజీ ప్రకటనకుముందే అన్నియేర్పాట్లుచేయడం ముదావహం. కేంద్రం అనుమతిపొందడం, నిపుణుల సలహాలు తీసుకోవడం, ప్రభుత్వనిర్ణయం అన్నీజరిగాయి.

ఆంధ్రప్రభుత్వం ముడిఫిలింఫ్యాక్టరీ ప్రయత్నం ఫిలింపరిశ్రమకే ఆశ్చర్యకరమైనవార్త. కారణం ఇది వేలతో, లక్షలతో అయ్యే పని కాదు. కోట్లుకావాలి. ఊటీఫ్యాక్టరీ 12 కోట్లు తిన్నది. అక్కడ ప్రస్తుతం పాజిటివ్ ఫిలిం, ఎక్స్‌రేఫిలిం తయారవుతోంది. కనుక కోట్లరూపాయలుఖర్చయ్యే ఈపథకం సత్ఫలితాలనే యిస్తుంది.

# ఊటీలో పాజిటివ్, ఆంధ్రలో నెగటివ్ ఫిలిం ఉత్పత్తి కావాలి!

దీనిని సహకారప్రాతిపదికపై ప్రారంభించడంవల్ల పరిశ్రమలోని ప్రముఖులు, సంపన్నులు వాటాదారులుకావచ్చు. ఈ కొత్తఫ్యాక్టరీ యేర్పాటు కనీసం అయిదేళ్లు పడుతుంది. అప్పటికి మనదేశం దిగుమతి చేసుకునేస్థాయినుండి ఎగుమతిచేసేస్థాయికి వస్తుంది. ప్రస్తుతం ఊటీఫ్యాక్టరీ నెలకు 15 వేల రోల్సు పాజిటివ్‌ఫిలిం తయారు చేస్తున్నది. రోజుకు 600 రోల్సు తయారు చేసేశక్తి దీనికున్నది. దీనివల్ల మన దేశంలో అవసరమయ్యే పాజిటివ్‌ఫిలిం తయారవుతున్నది.

నెగటివ్‌ఫిలిం మరీ ఖరీదైనది. ఎక్కువ విదేశీద్రవ్యం ఖర్చుఅవుతున్నది నెగటివ్ కోసమే. కనుక ఆంధ్రప్రభుత్వం నిర్మించే ముడిఫిలింఫ్యాక్టరీ నెగటివ్‌ఫిలిం తయారు చేస్తేమేలు. అందుకేఅయితే విదేశీప్రభుత్వాల సహాయం పూర్తిగాలభిస్తుంది. ఊటీఫ్యాక్టరీ పాజిటివ్‌ఫిలిం తయారుచేస్తే, ఆంధ్ర ఫ్యాక్టరీ నెగటివ్ ఫిలిం తయారుచేస్తే సినిమాపరిశ్రమకు ఫిలిం కొరత తగ్గిపోతుంది.

హార్సిలీకొండలపై లేదా అరకు లోయలలో, వికారాబాద్‌లో ఈ ఫ్యాక్టరీ నిర్మిత మవునని, అక్కడి వాతావరణం అనుకూలంగా ఉంటుందని అంచనాలు వేశారు. అరకు లోయకన్నా, వికారాబాదుకన్నా హార్సిలీకొండలు తగిన ప్రదేశము అనిపిస్తుంది.

ఈ ఫ్యాక్టరీ తయారైతే కొన్ని లక్షల రూపాయల విదేశద్రవ్యం ఆదాచేసినట్లు అవుతుంది. పైగా యితర దేశాలకు సైతం మనం ఫిలిం ఎగుమతిచేసే స్థితిలోకివస్తాం.

### ఉత్తమచిత్రం రంగులరాట్నం

# శ్రీ బి. ఎన్. రెడ్డికి స్వర్ణనంది

రాష్ట్రప్రభుత్వం ఉత్తమ చిత్రాల నిర్ణయంలో వాహినీవారి 'రంగులరాట్నం' ప్రథమస్థానం పొందింది. బంగారునంది బహుమతికి అర్హమైంది. దర్శక నిర్మాత శ్రీ బి. ఎన్. రెడ్డికి ఆ బహుమతి లభిస్తుంది.

శార్వరి

అన్నపూర్ణవారి 'చిలకా-గోరింక' కు రెండవ బహుమతి, జగపతివారి 'ఆస్తిపరులు' కు మూడవబహుమతి లభించాయి. వీటికి వరుసగా రజితనంది, కాంశ్యనంది లభిస్తాయి. రంగులరాట్నం కథా రచయిత శ్రీ పాలగుమ్మి పద్మరాజుకి ఉత్తమ సినీ కథకుడుగా ప్రథమస్థానం, చిలక-గోరింక కథకులు ఆత్రేయ, ప్రత్యగాత్మలకు ద్వితీయస్థానం లభించాయి.

న్యాయనిర్ణేతలుగా శ్రీ ఎం. శేషాచలపతి, కె. వి. గోపాలస్వామి, ఎ. వీరభద్రరావు, వి. వి. మాణిక్యాలరావు వ్యవహరించారు.

ఈ బహుమతులను ఏప్రిల్ 19న శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటైన ప్రత్యేకసభలో యిస్తారు. రవీంద్రభారతిలో శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఈ బహుమతులు అందచేస్తారు. ఉత్తమ చిత్రాలకు, వాటి దర్శకులకు, నిర్మాతలకు, ఉత్తమ కథా రచయితలకు బహుమతులతోపాటు ఈ క్రిందివారికి మోమెంటోలు బహూకరిస్తారు.

రంగులరాట్నంలో కొత్తహీరో చంద్రమోహన్, అంజలీదేవి; చిలకాగోరింక హీరో కృష్ణంరాజు, కృష్ణకుమారి; ఆస్తిపరులు హీరో అక్కినేని నాగేశ్వరరావు, జయలలిత.

ఈమూడు చిత్రాలలో సహాయపాత్రలు ధరించిన వారిలో ఒక్కొక్కరికి ప్రశంసాపత్రాలు లభిస్తాయి.

శ్రీ బి. ఎన్. రెడ్డి ప్రభృతులకు మా అభినందనలు అందచేస్తున్నాం.

### సినిమాలు: కళాకారులు: టాక్సులు—ప్రముఖుల అభిప్రాయాలు

శ్రీ పి. పుల్లయ్య

సినిమా నిర్మాతలకు విస్తృతంగా ఆర్థిక పెట్టుబడులు అవసరం వున్నది. సెన్సార్ నిబంధనలు సరళంగా వుండవలసిన అవసరం వున్నది. ఆ రెండు జరిగినపుడే సినిమా పునాదులు గట్టి పడతాయి.




# పన్నులు—ప్రముఖుల అభిప్రాయాలు

కొందరు నటీనటుల నిర్మాతల, దర్శకుల గ్లామర్, సంపదచూచి ఫిలిం పరిశ్రమలోని ప్రతివారు అంతటి సంపన్నులే నన్న అభిప్రాయాన్ని అధికారులు మరచిపోవాలి. వీరు డబ్బు గలవారు గనుక ఎంతగా పన్నులు వేసినా పరవాలేదు అనుకుంటారు. మొండిగా, కఠినంగా వ్యవహరిస్తారు. నిజంగా ఫిలిం పరిశ్రమలోని చాలామంది ఇతర వృత్తులలోని వారి కంటె ఆదాయం తక్కువ. డిస్ట్రిబ్యూటర్లు, దర్శకులుకూడా ఏ కొద్దిమందో గడించగలుగుతున్నారు గానీ అంతాకాదు.

నేటి ఫిలింపరిశ్రమను అవగాహన చేసుకొని ప్రభుత్వం నిర్ణయాలుచేయాలి. వాటి సమస్యలను దయగాపరిశీలించాలి, పరిష్కరించాలి. ఏ యితర వ్యాపారంలోకన్న ఈ సినిమావ్యాపారంలో గోల్‌మాల్ ఎక్కువ. ప్రభుత్వం ఋణసౌకర్యాలు కలిగించాలి. ఫిలిం ఫైనాన్సు కార్పొరేషన్ వైఖరికూడా మారాలి. బ్యాంకులు నిర్మాతలకు అప్పులు యిచ్చేపద్ధతిరావాలి. అందుకు అనుగుణంగా బ్యాంకు నిబంధనలు మార్చడం అవసరం.

సెన్సార్ విషయంలో అభిప్రాయ భేదాలున్నపుడు వాటిని సెన్సార్ అధికారులు త్వరగా పరిష్కరించాలి. ప్రభుత్వ వైఖరి నిర్మాణాత్మకంగా ఉండడం అవసరం.

శ్రీ డి. మధుసూదనరావు

సినిమా నిర్మాణంలో ప్రధానంగా కనిపించేవ్యక్తి నిర్మాత. ప్రభుత్వదృష్టిలో కూడా అతనే కనిపిస్తాడు. అతనిపైననే పన్నులు విపరీతంగా పడతాయి. 1930 తో యీ నిబంధనలు ఏర్పడినపుడు ప్రతిచిత్రం ఇంతో అంతో లాభంగడించేది. ఆరోజుల్లో నిర్మాణమయ్యే చిత్రాలే కొద్ది. నిర్మాణ వ్యయం తక్కువ. ఈరోజు నిర్మాణ వ్యయంతో పోల్చడానికి వీల్లేదు.

ఇంత ఆదాయం వస్తుందని అంచనావేసి, దానిపై ఆదాయంపన్ను వేయడం అంటే నిర్మాతను దివాలా తీయించడమే. ఈనాడు గ్లామర్‌వల్ల ఆకర్షితులై రంగంలో ప్రవేశించే నిర్మాతలు ఎందరు విజయం పొందగలుగుతున్నారు?

ఫిలిం నిర్మాతలనుకూడా పన్నుల విషయంలో దయగా చూడాలి.

మిగతా పరిశ్రమలతో దీనిని సమంగా చూస్తేచాలు. అంతేగాని యిక్కడ నిధులున్నాయి కొల్లగొట్టుకుందాం అన్న ధోరణి లేకుండావుంటే మేలుచేసినట్లే. లాభాలపైన పన్నులు వేయవచ్చు. కానీ ఫిలింనిర్మాణంలో ఖర్చులపైన పన్నులు వేయడం న్యాయంకాదు. చాలా చిత్రాలకు అసలు ఖర్చులే గిట్టుబాటుకావడంలేదు.

పరిశ్రమకు అవసరమైన పరికరాల దిగుమతికి పూర్తి అవకాశం ఏర్పడాలి. బ్లాక్‌లో కొనడంవల్ల నిర్మాణపు ఖర్చులు పెరిగిపోతున్నాయి. విదేశీద్రవ్యం లేకపోతే రష్యా, తదితర ప్రాచ్యదేశాల పరికరాలు తెప్పించవచ్చు. ఆ దేశాలకు రూపాయలు చెల్లిస్తేచాలు.

ఫిలిం పరిశ్రమనుండి ప్రభుత్వం రాబట్టే డబ్బులో కొంత భాగం అయినా తిరిగి పరిశ్రమకు ఉపయోగించాలి. అది నిర్మాతలకు ఋణాలుగా యివ్వవచ్చు.

శ్రీ ఎన్. టి. రామారావు

ఫిలిం పరిశ్రమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం సంతృప్తికరంగా వ్యవహరించడంలేదు. సినిమా ప్రముఖులు సలహా సంప్రదింపులు ప్రభుత్వానికి అవసరంలేదు. ఇచ్చిన సూచనలు పెడచెవిని పెడతారు.

ప్రభుత్వం చేయవలసినవని ఫిలిం కన్సల్టేటివ్ సంఘాన్ని ఏర్పరచాలి. ఫిలిం పరిశ్రమలోని అన్నిశాఖలవారికి అందులో ప్రాతినిధ్యం వుండాలి. వారి సలహాలన్నీ ప్రభుత్వం స్వీకరించాలి. ఆ సంఘంలో చర్చించనిదే ఏ నిర్ణయాలు చేయకూడదు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు

ఫిలిం పరిశ్రమలో తల మానికాలైన నిర్మాతల సమస్యలు పరిష్కారమైతే, సినిమా పరిశ్రమ సమస్యలన్నీ పరిష్కారమైనట్టే. నిర్మాతలపై పన్నులు విధించే పద్ధతిని చర్చించేందుకు ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించాలి.

'బంగారు గుడ్లు పెట్టే బాతులు చంపడం' వంటిది ప్రభుత్వ వైఖరి. దాని ఆరోగ్యం చూస్తే పోషిస్తే యింకాయింకా బంగారు గుడ్లు పెడుతుంది. ఫిలిం పరిశ్రమ నుండి ప్రభుత్వానికి వస్తోన్న ఆదాయం చాలా ఎక్కువే. ఏ పెట్టుబడి లేకుండా ఈ ఆదాయం వస్తోంది.

నిర్మాతకు సౌకర్యాలు ఎక్కువచేస్తే ప్రభుత్వ ఆదాయం యింకా పెరుగుతుంది.

— —


## పొగాకు సాగు

మొదటిరకము ఎర్రనేల - అనుకూల ప్రాంతము - 11 ఎకరములు - కౌయింటుగా చేయుటకుగాని లేక మక్తాకు యిచ్చుటకుగాని అంగీకారము.

వివరములకు:

వి. శంకరనారాయణరావు,

పామూరు — (నెల్లూరుజిల్లా.)



# జనవాణి

( 4 వ పేజీ కొరవ )

మంత్రికి 90 వేల ప్రభుత్వోద్యోగుల కుటుంబ బాధలేమి తెలుస్తాయి? అందుకే పొదుపు పేరుతో 90 వేల ప్రభుత్వోద్యోగులను రిట్రెంచ్ చేయాలనేసంకల్పం వారికికల్గింది.

అదనపు భూమిశిస్తు చట్టం చెల్లనేరదనే సుప్రీంకోర్టు తీర్పుమూలాన, రైతాంగంపై మొత్తం భూమిశిస్తునే రద్దుచేసిన పంజాబ్ కాంగ్రెసేతర ప్రభుత్వ అనుభవాన్నిగాని స్వీకరించే స్థితిలో మన రాష్ట్ర ప్రభుత్వం లేదా?

నిజంగా పొదుపుకావాలని కాంక్షించే ప్రభుత్వమే అయితే 90 వేలమందిని నిరుద్యోగుల్ని చెయ్యాల్సిన పనిలేదు. ముందు పరిపాలనలో చిత్తశుద్ధిని ప్రదర్శించమనండి. మద్రాసు మంత్రులుమాదిరిగా సమస్య నెరవేరేదాకా తమజీతాలు తీసుకోకుండావుండకూడదా? వాళ్లలాగా జీతాలు కనీసం తగ్గించుకోనైనా లేదే. ప్రభుత్వభవనాలను, సొంతసిబ్బందిని ముందు తగ్గించుకోమనండి; టూరింగులకు, పర్యటనలకు బత్తాలు మానుకోమనండి. ముందు తాము దారిచూపి, ఆదారిన ప్రభుత్వోద్యోగస్తులను నడవమనండి. అదీ సరైన పద్ధతి. తామేమో బాగుండాల; ఇతరులెట్లాపోతే మనకెందుకు అనే ధోరణి మనమంత్రులు ఎప్పుడు మానుతారో అప్పుడే దేశం ముందుకుపోతుంది.

నెల్లూరు. —సదానంద.

## పలకల గనులు మైకావలె రాణించాలి

నెల్లూరుజిల్లాలోని మైకా గనులకు కేంద్ర స్థానమైన కలిచేడులో వెల్‌ఫేర్ ఫండ్ స్థాపించబడి, దాని శాఖలు గని కార్మికులు గల గ్రామాదుల్లో స్కూల్సు, మధ్యాహ్న భోజనవసతులు, వైద్య సౌకర్యాలు, వగైరా అనేకసదుపాయాలు కల్గిస్తున్నది.

బీహారులోని మైకా గనులకు కేంద్ర స్థానమైన 'కొడర్మా'లోకూడా యీ సంస్థ ఆ కార్మికులకు అనేక సదుపాయాలు కల్గిస్తున్నది.

మన జిల్లాలోని పొదిలి తాలూకాలో పలకలగనులున్నాయి. పేరుమనది,అనుభవించేదిమాత్రం మార్కాపురం. ప్రపంచంలో అభ్రకం వుత్పత్తికి ఇండియాకు ప్రథమ స్థానమున్నట్లు పలకల గనులకు భారతదేశంలో పొదిలికే ప్రథమ స్థానం. 80 శాతం వుత్పత్తి యిక్కడనుండే. ఇక్కడవున్న 4 గనుల్లో 800 కార్మికులు పనిచేస్తున్నా, గనులనుండి తియబడిన రాళ్ళను సుమారు 4 వేల మంది కార్మికులు పలకలను తయారు చేస్తున్నారు.

పలకల డిమాండు వున్నంతవరకు ఈ గనులకు విలువ తగ్గదు. మైకా గనుల మాదిరి ప్రాడక్షన్ లేదని నిలపాల్సిన అవసరంలేదు. ఇక్కడ ఏ వసతి చేసినా శాశ్వతంగా వుండేందుకు వీలుంటుంది. లేబర్ కాలనీ ఏర్పడితే దానిని సద్వినియోగం చేసుకొనేందుకు బాగా వీలుంది.

పలకల గనుల్లో పనిచేసే కార్మికులు తుమ్మల చెరువు, ఐడ్డపల్లి, సూరేపల్లి, కేతగుడిపి, కండివారిపల్లె, రాయవరం, లక్ష్మక్కపల్లె, ఓబాయిపల్లె, జగన్నాథపురం గ్రామాలనుండి వస్తుంటారు. ఉండేది మెట్టభూములే కాబట్టి కేవలం వర్షాధారంవల్ల పండేపంటలు తిండికి చాలనందున చాలామంది పలకల తయారీపై ఆధారపడి కుటీరపరిశ్రమగా చేస్తున్నారు. అనేకమంది కార్మికులకు యితర జీవనోపాధిలేదు. వైద్యసౌకర్యం, రవాణా సౌకర్యం, వినోదసౌకర్యాలు కలిచేడు ప్రాంతంలో వున్నట్లులేవు. ఇక్కడనుండి వైద్యశాలకు పోవాలంటే 6 మైళ్ళలో వుండే మార్కాపురానికో, 5 మైళ్ళలో వుండే తర్లుబాడుకో పోవాలి. రవాణా సౌకర్యాలుకూడా లేవు. రోడ్డు, లేకుంటే బాట ఐనా వుంటే గదా రవాణా అనే మాట.

మైకాగనుల కార్మికులు అనుభవించే సౌకర్యాలు ఇక్కడవుండే పలకలగనుల కార్మికులుకూడా అనుభవించేటట్లు గృహ, వైద్య, విద్య, వినోదాదిసౌకర్యాలు కల్పించాల్సిందిగా కోరుతున్నాను.

తుమ్మలచెరువు— కె. పి. రెడ్డి

## కరెంటుబాధలు

వ్యవసాయానికి ఎలక్ట్రిక్ మోటారు పంపులకు కరెంటు మంజూరుచేసేటప్పుడు 'యాన్యువల్ మినిమం గ్యారంటీ' వంటి పత్రములు వ్రాయించుకొనివున్నారు. 1 హార్సుపవరుకు కరెంటును రైతులు వుపయోగపర్చినా, వుపయోగ పర్చకున్నా రు.25లు లెక్కనవసూలుచేస్తున్నారు.

నెల్లూరు – కోవూరు తాలూకా డెల్టా ప్రాంతపురైతులు సదరు కరెంటుమోటారు పంపులను ముఖ్యంగా ఎండాకాలంలో మాగాణిపైర్లకూ, తోటపైర్లకు వాడుతూ వుంటారు.

గతసంవత్సరం ఫిబ్రవరినెల మొదలు కరెంటు ఓల్టేజి చాలా తక్కువగా వుంటూ వుండి మార్చినెలనుండి కరెంటు లేకుండా వుండింది. ఒకవేళవున్నా ఓల్టేజి చాలతక్కువగా వున్నందున కొన్ని మోటారుస్టార్టర్లు నష్టముఎత్తుకొనలేకను. కొన్నినష్టయి ఎత్తుకొని మోటార్లు చాలవేడెక్కి, తగలపడ్డం, లేక ఆగిపోవడం తటస్థించి పైర్లు ఎండిపోవడం జరిగింది కరెంటు వుండీ లేనట్లే అయింది.

అట్లాంటప్పుడు యాన్యువల్ మినిమం గ్యారంటీ ప్రకారం వసూలుచేయడం ఘోరమే అనిపించుకుంటుంది. దాన్నిరద్దు చేయడం కనీసన్యాయం.

-కె. తిరువెంగడాచార్యులు

## సమితిబాధలు

ఆత్మకూరు పంచాయతీసమితి బి.డి.ఓ. గారివి వొట్టిమాటల బండారంగాని క్రియా నిదర్శనాల్లేవు. ప్రతినెల 5 తేది లోపల టీచర్లకు జీతాలు అందేలాగ చూడాలని ప్రతి సెంటరు మీటింగులో అనడం తప్పితే వచ్చిందెవరికి? సక్రమంగా జీతాలు రాకపోతే గ్రామాల్లోని బీద వుపాధ్యాయులు ఎంత బాధపడ్తారో వూహించినట్లేలేదు. అడుగడుక్కి సెలవుపెట్టి అనంతపూరి బండెక్కి పోతారు. ఇట్లా జరిగితే ఎట్లా?

—ఒక బాధితుడు

* * *

పొదలకూరు సమితిలో సిబ్బందికి 9 నెలలనుండి బత్తేలు యివ్వడంలేదు. జీతాలుకూడా 10 తేది గాని యివ్వడంలేదు ప్రెసిడెంటుగారుమాత్రం సిబ్బంది క్యాంపులకు పోకుంటే స్టాఫ్‌మీటింగులో యిష్టం వచ్చినట్లు మాట్లాడుతారు. జీతంనుండి ఎంతకాలమని చార్జీలు పెట్టుకొని తిరగ్గలరు? నామటుకు నాకు ఆరునెల్లనుండి టి. ఏ. రాలేదు.

బి. డి. ఓ. గారుమాత్రం ప్రతినెల 25 రోజులు డైరీ, 20 రోజులు టి. ఏ.–150 రూపాయలు తీసుకొంటున్నారు. గెజిటెడ్ ఆఫీసరుగా వున్నవారికి టి. ఏ. ల మీద అంత యిదివుంటే ఎక్స్. టి. వో. లకు వుండదా? బి. డి. వో. గారు నెలకు 15 దినాలు నెల్లూరులోను, మిగతా దినాలు పొదలకూరులోను వుంటారు. డైరీలో మాత్రం ఏమిటో వుంటుంది. నిజంగా టూరుకు పోయినవారికి మాత్రం బత్తేలు రావు. ఇదీ మా గొడవ.

—ఒక ఉద్యోగి

## క్రీడారంగం

(3 పేజీ కొరవ)

కూరపాటి రామకృష్ణారెడ్డి కుమారుడు, రాష్ట్రస్థాయి క్రికెట్ఆటగాడు కె ప్రభాకరరెడ్డి షీల్డు బహూకరించారు.

బాటింగ్‌లో శ్రీ టి. వి. రమణ (రాష్ట్ర ఆటగాడు), బౌలింగులో రమణ తమ్ముడు శ్రీ టి. రామమూర్తి – ఇద్దరూ ఎన్. యు. సి. సి. ఆటగాళ్లు; ఫీల్డింగ్‌లో పాత ఫుట్‌బాల్ఆటగాడు, అందరికీ పరిచితుడు అయిన పర్లా మునిసుబ్రహ్మణ్యం కుమారుడు మోహన్‌కుమార్ (వి. ఆర్. కాలేజి); స్కూలు విద్యార్థుల్లో కె. వి. ఆర్. సుబ్బారెడ్డి కొమారుడు, వి. ఆర్. హైస్కూలువిద్యార్థి, స్కూల్సుటీముకెప్టెన్ అయిన శ్రీ కె. శ్రీనివాసులురెడ్డి రోలింగ్ కప్పులు గెల్చుకున్నారు.

ఈ కప్పులు బహూకరించినవారు బ్యాటింగ్– హోటల్ మంజు అధిపతీయుడు, యువటెన్నిస్ ఆటగాడు శ్రీ కె. వి. కృష్ణారెడ్డి; బౌలింగ్– వి. ఆర్. కాలేజి లెక్చరర్, ఎన్. యు. సి సి. సెక్రెటరీ, నెల్లూరు టెన్నిస్ వ్యాప్తికి పాటుపడుతున్నవాడు అయిన శ్రీ వి. ఎస్. రామచంద్రరావు; ఫీల్డింగ్– రేబాల దశరథరామరెడ్డి కుమారుడు, బహుక్రీడాలోలుడు, నిపుణుడు అయిన శ్రీ విజయకుమార్‌రెడ్డి; స్కూల్ విద్యార్థి బహుమతి– రాష్ట్రస్థాయిలో క్రికెట్ ఆటగాడు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ టి. వి. రమణ. ఈ రోలింగ్ కప్పులేగాక పైంజేతలందరికీ శాశ్వత కప్పులు కూడా బహూకరించబడ్డాయి.

ఇన్నింగ్సులో అత్యధిక పరుగులు తీసిన శ్రీ కె ప్రభాకరరెడ్డి, ఇన్నింగ్సులో అత్యధిక వికెట్లు సంపాదించిన డి. రామచంద్రరావు (వి. ఆర్. కాలేజి) బహుమతులు సంపాదించుకొన్నారు. వ్యక్తిగతంగా శ్రీ టి. వి. రమణ రెండు ప్రత్యేక బహుమతులను యిచ్చారు. ఇవి ప్రశంసనీయంగా ఆడిన స్కూలు విద్యార్థి టి. రామమూర్తి (వి. ఆర్. హైస్కూలు)కి, తిరుపతిలో జరిగిన అంతర్కళాశాలల పోటీల్లో ప్రతిభావంతంగా బ్యాటింగ్ చేసిన శ్రీ డి. వి. శివకుమార్ (వి. ఆర్. కాలేజి కెప్టెన్) కి ఇవ్వబడ్డాయి.

ఈ పోటీలవల్ల కొన్ని విషయాలు, క్రీడా సంబంధమైనవి విశదంగా తెల్పివచ్చాయి. మొదటిది కొంతమందివుత్సాహవంతులైన ఆటగాళ్లు వాళ్ల కాలం, శ్రమ, డబ్బు ఖర్చుపెట్టుకోవడం వల్లనే ఈ వూర్లో క్రికెట్ పేరు యీ మాత్రమైనా వినపడుతున్నది కాని బాహుళ్యమైన ప్రజాదరణవల్లమాత్రం కాదు. అర్థికంగా అసోసియేషన్ కార్యకర్తలు అధికారుల దయాధర్మాలమీద పూర్తిగా ఆధారపడవల్సి వచ్చింది. జిల్లా కలెక్టరుగారు దయతో 400 రూపాయలు విరాళంగా తమ స్వంత గ్రాంటు నుండి యిచ్చినందువల్లే యీ పోటీలు, బహుమతుల ప్రదానోత్సవం జరగడమనేది సాధ్యపడింది.

పట్టణంలో డబ్బున్న వారికికొదువలేదు. పదో, పాతికో యివ్వడం వాళ్ళకు కష్టమైన విషయం అంతకంటేకాదు. ఇద్దామనే అభిలాషలేదు అంతే. క్రికెట్ ఆడడం, ఆడించడంకూడా డబ్బుతో కూడిన పని. ఎన్నాళ్ళూ యీ విధంగా ఆర్థిక స్తోమత లేకుండా క్రికెట్ యీ వూళ్ళో నిలబడగలుగుతుంది? అనే ధర్మ సందేహం అందరికీ కల్గుతుంది.

ఇక రెండవవిషయం: అందరికీ అందుబాటులో– అటు ప్రేక్షకులకు, ఆటగాళ్లకు –వూరిమధ్యలో కాకపోతే పోయింది, వూరికి సమీపంలో మైదానం వంటిది లేక పోవడం చాలా వెలితిగా, బాధాకరంగావున్నది. కాలేజిమైదానం వుందనుకోండి. అదిచాలా చిన్నది. అందులోనే ఫుట్‌బాల్, హాకీ, వాలీబాల్, బాస్కెట్, బ్యాడ్మింటన్, టెన్నిస్ (ప్రస్తుతం లేదనుకోండి) చెడుగుడు –ఇన్నీ అక్కడే ఆడుకోవాలి. పైగా అది కాలేజీకి, హైస్కూలుకు, ఊరిలో ఆటగాళ్ళకు వుమ్మడి మైదానంగా వుపయోగపడాలి. ఇదిగాక రాజకీయమైన మీటింగులకు, ఎన్. సి. సి. పెరేడ్లకు, కాలేజిలో పెళ్ళిళ్ళయితే ధనవంతుల కార్లకు అదే శరణ్యం. ప్రపంచ క్రీడాస్థాయి దిన దినానికీ అభివృద్ధి చెందుతోంది. అన్ని దేశాలు క్రీడలమీద లక్షల, కోట్ల రూపాయలు ఖర్చు పెడ్తున్నాయి. మనవూరిదౌర్భాగ్యం యిట్లా తగలబడింది. మాటలో మాట– ఎ. సి. రాఫిల్ స్టేడియం విషయం ఏమైంది?

### యువ క్రీడాకారులు

పైగొడవలన్నీ వదిలేసిచూస్తే యీ పోటీల్లో కొంతమంది యువ క్రీడాకారులు అందరికళ్లను ఆకర్షించారు. కాలేజిటీములో శివకుమార్ (బ్యాటింగులోను), రామచంద్రరావు (బౌలింగ్‌లోను), మోహన్‌కుమార్ (ఫీల్డింగులోను) తమ ఆధిక్యతను నిరూపించుకున్నారు. ఎన్.యు.సి.సి. టీములో స్వర్గీయ దివుకుల మాలకొండయ్యగారి మనుమడు, శ్రీ సత్యనారాయణ కుమారుడు, వి. ఆర్. హైస్కూలు విద్యార్థి సుధాకర్ బ్యాటింగులోను, బౌలింగులోను పైకి రాగల వాడని పించు కున్నాడు. అదే విధంగా స్కూల్సుటీములో వి. ఆర్. హైస్కూలుకు చెందిన శ్రీనివాసులురెడ్డి, టి. రామమూర్తి బౌలింగు–బ్యాటింగ్‌లోను, గవర్నమెంటు మోడల్ స్కూలుకు చెందిన బాబూరావు బౌలింగులోను; సెంట్‌పీటర్స్ హైస్కూలుకు చెందిన సురేంద్రనాథబాబు బౌలింగులోను ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించారు. ఈ కుర్రవాళ్ళు యీ పోటీలోనే గాకుండా, యీమధ్యనే జరిగిన గ్రిగ్ పోటీల్లో కూడా సమర్థవంతంగా ఆడారు. వీళ్లందరికీ ప్రోత్సాహమిచ్చి, ఆటను పెంపొందించుకొనేందుకు తగినవసతులు కల్పించి, వాళ్లను పైకి తీసుకరావల్సిన బాధ్యత ఆయాస్కూళ్లపైన, భవిష్యత్తులో వారు చేరబోయే కళాశాలలపైన వుంది.

ఈ సందర్భంలో నెల్లూరు యునైటెడ్ క్రికెట్ క్లబ్బువారు క్రీడావిషయంలో నిర్వహిస్తున్న పాత్రనుగూర్చి రెండుమాటలు– గత ఎనిమిదేళ్ళుగా యీ సంస్థ నెల్లూరు క్రికెట్ అభివృద్ధికి చాల దోహదం చేస్తున్నది. ఈ క్లబ్బుద్వారా పైకివచ్చి, రాష్ట్రస్థాయిలో, విశ్వవిద్యాలయ స్థాయిలో ఆడినక్రీడాకారులు చాలమందివున్నారు. వ్యయప్రయాసలతోకూడిన క్రికెట్‌ను ఇన్నిరోజులుగా నిర్వహిస్తున్న యీ క్లబ్బు కార్యకర్తలకు క్రికెట్ అభిమానులు ధన్యవాదాలర్పించతగ్గవారు. అయితే క్రికెట్ నిర్వహణ వ్యక్తులపై ఆధారపడివుండడం ఎప్పటికీ శ్రేయస్కరంకాదు. ఆ వ్యక్తులు రంగంనుండి వైదొలగితే తర్వాత ఏమౌతుంది అనేది ఆలోచించాలె. అందుచేత పట్టణంలో క్రికెట్టును కట్టుదిట్టమైన ప్రాతిపదికపై తెచ్చేందుకు క్రీడాభిమానులు కృషి సలుపగలరని ఆశిద్దాం. —మా క్రీ. వి.

## వారంవారం

(3 వ పేజికొరవ)

త్రలో ఎట్టి స్థితిలో వుంటిమో, మళ్లీ యిప్పుడు మనం అదే స్థితిలో వున్నాము.

ఆనాడు అధినివేశప్రతిపత్తియా, సంపూర్ణస్వాతంత్ర్యమా అనే వివాదంలో దేశభక్తులు పడివుండిరి. రెంటికీ మధ్యేమార్గంగా పూర్ణస్వరాజ్యం అనే నినాదాన్ని గాంధీజీ లేవదీశారు. స్వాతంత్ర్యపోరాటం అందులోవున్నదిగనక అందరికీ అది నచ్చింది.

ఈనాడు దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధికి తేవడానికి సోషలిస్టు పంథాకూ స్వతంత్రమార్గానికి మధ్యేమార్గమైవుండి, అభివృద్ధిసాధకాన్ని కలిగివుండే విధానయాత్రను సూచించగల దేశనాయకులున్నారా? అదేసమస్య.

కాంగ్రెస్ యుక్తంగాగాని, లేక కాంగ్రెస్ మినహాగాగాని జాతీయమార్గం లక్ష్యమైతే ఈదేశంలో పార్లమెంటరీడెమొక్రసీ అనేది నిల్చివుంటుంది. లేకుంటే మనమూ పాక్‌వారూ ఏకంఅవుతాము! కామా?

## వనితాలోకం

(4 వ పేజి కొరవ)

బట్టలు ఆవిడే చూడివ్వాలి. తలకు నూనె ఆమే పట్టించాలి అనేకంటే వీలున్నంతవరకూ తమపని తామే చేసుకొంటే ఎంత బరువుతగ్గుతుంది? చేయి తిరిగవున్నప్పుడు స్త్రీ తప్పక సంతోషంగా చేస్తుంది. పిల్లలు కలిగేటకూడా పనులన్నీ భార్యచేతిమీదే జరగాలి అనుకొనే పురుషులెందరోగదా!

భర్త, పిల్లలకొరకు ఎంతశ్రమపడినా స్త్రీ కోరేది కాస్త సానుభూతి, ప్రేమతో చిన్నపొగడ్త. ఇదివుంటే యింక ఎంత పనైనా సంతోషంగాచేస్తుంది స్త్రీ.


నెల్లూరు మునిసిపాలిటీవారి ప్రకటన

# ఎరువులు వేలం

1966–67 సంవత్సరములో కృష్ణాపట్నం ఎరువుల డిపోలోను, నరుకూరురోడ్డు ఎరువుల డిపోలోను తయారుచేయబడిన సుమారు 7021 టన్నుల ఎరువును ఈ క్రింద వివరింపబడిన ప్రదేశములలో వాటికి ఎదురుగా చూపబడిన తేదులలో బహిరంగముగా వేలము వేయబడును. లాటు 1-కి రూ. 10/- లు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలయును. వేలము షరతులు వగయిరాలను మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

| ఎరువు వివరము | వేలమువేయు స్థలము | వేలమువేయు తేది |
|---|---|---|
| కృష్ణాపట్నంరోడ్డు డిపోలో తయారుచేయబడిన ఎరువులు | కృష్ణాపట్నంరోడ్డు డిపోవద్ద | 4–5–1967 ఉదయం 8 గం॥ నుండి |
| నరుకూరురోడ్డు డిపోలో తయారుచేయబడిన ఎరువులు | నరుకూరురోడ్డు డిపోవద్ద | 5–5–1967 ఉదయం 8 గం॥ నుండి |

యస్. యం. ముర్తుజా,
సెక్రటరీ & స్పెషల్ఆఫీసరు.
మునిసిపల్ ఆఫీసు – నెల్లూరు. 12–4–67.

# నెల్లూరు ముచ్చట్లు

(2 వ పేజీ తరువాయి)

కాలయాపన చేస్తున్నారని చేర్మెన్ మంత్రికి చెప్పారట. ఐనలీలకు నంబ ధింది వీరి స్వాధీనంలోవున్న సమితులలో పని పత్తు వ్రుత్తులను ఏ విధంగా వింకరి స్తున్నది సోదాహరణంగా వివరిస్తూ, ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖకు, ప్రభు త్వానికిరిపోర్టుచేసి వున్నామని చెప్పారట.

ఏమైనా చేర్మెన్ ప్రత్యర్థివర్గం కాస్త హుందాగా వ్యవహరించ వలసిందని పించింది. అల్లరి చిల్లరిగా ప్రవర్తించడం పెద్దవసగాదు నిన్న జి. ప. లో వీరి వైఖరిచూస్తే, వీరి ధోరణి ఇక ముందు ముందు మరింతదురుసుగా వుండబోతుందా అనిపిస్తుంది. ఇతర్ల విషయం ఎట్లయినా, రక్తవత్సలరెడ్డి మాత్రం ఇలాంటి వివా దాల్లో తగాదాల్లో రభసాల్లో ప్రమేయం పెట్టుకోకుండడం మంచిదని మా అభి ప్రాయం. పాపం! పొదలకూరు పెసి డెంటు నవ్వకపోయినా నవ్వినట్లుంటుంది; ఏమిచేస్తాం!

. . .

ఇటీవల ఏ. సి. వర్గంవారి దృష్టి ఎక్కు వగా జి. ప. మీద వుంటున్నట్లున్నది. ఎన్నికలతర్వాత ఏ. సి మళ్లీ మంత్రి అయినప్పటినుంచి ఈ తలంపు గాఢమైన ట్లుంది. తమ స్వంతమనిషి చేర్మెన్ కావా లనే పట్టుదల వీరికున్నట్లులేదు; ఎవర్నో ఒకర్ని బలపరిచి వారిని చేర్మెన్ చేసి, చంద్ర శేఖరరెడ్డిని గద్దెదింపాలనేదే వీరి లక్ష్యంగా కనబడుతుంది. ఉత్తరాన కొందరిని, దక్షిణానకొందర్ని కదలించడం, వుభయ మిత్రులద్వారా ఎరలు వేయడం జరుగుతున్నదంటున్నారు. వీరికృషి ఎంత వరకు నెరవేరిందో, ఎంతవరకు నెరవేర డానికి అవకాశముందో తెలియదు. అంత రంగికంగావున్న యీ ఆలోచనలు, ప్రయ త్నాల ప్రతిబింబమేనేమో నిన్న జి. ప. సమావేశంలోని రచ్చ? చంద్రశేఖరరెడ్డి. వర్గమువర్గము దీనిని పసిగట్టకపోయినట్లు లేదు; తగిన అప్రమత్తతలో వుండక పోయినట్లూలేదు.

. . .

ఇదిట్లావుంటే 20తేది జి. ప. సంఘ టనపై ఆంధ్రపత్రిక విచిత్రమైన కథనం ప్రకటించింది. చేర్మెన్ చంద్రశేఖరరెడ్డి సభలో సభ్యులను మంత్రికి పరిచయం చేయడంలో ఒక సమితి అధ్యక్షుణ్ణి మరో సమితి అధ్యక్షుడుగా పేర్కొన్నందువల్ల గలభా జరిగిందట! ఎవరు ఏ సమితి అధ్య క్షుడైంది తెలియని అవ్యక్తుడా చంద్రశేఖర రెడ్డి? ఆదిశేషయ్యగారి అటువంటి రిపోర్టులు నెల్లూరీయులకు ఈవిధంగా అప్పుడప్పుడు వినోదాన్ని కూరుస్తుంటాయి!

## థర్మల్ స్టేషన్ ప్రమాదం 12 మందికి గాయాలు

18 తేది సాయంకాలం నెల్లూరు థర్మల్ స్టేషన్‌లో ఒక ప్రమాదంజరిగి, ఇద్దరు అసిస్టెంటు ఇంజనీర్లతోసహా మొత్తం 12 మంది గాయపడి, నెల్లూరు పెద్దాస్పత్రిలో చికిత్స పొందుతూ, కోలుకుంటున్నారు.

18 తేది సాయంత్రం నెల్లూరుకు విద్యు చ్ఛక్తి సరఫరాచేసే పీడర్లును కంట్రోలు చేసే 'ట్యాంక్' పరికరాన్ని తనిఖీచేసి, సరిగావున్నట్లు తేల్చుకొని ఆన్‌చేశారట. ఆ యంత్రంలోని ఆయిల్ పొగలుసెగలు గ్రక్కుతూ విరజిమ్మి, ప్రక్కనున్న వారిపై బడి ముఖాలు, చేతులు కాలిపోయాయి. బి. సాంబశివరావు, ఎ.జి.కె. రావు (అసి స్టెంటు ఇంజనీర్లు); సిహెచ్. బి రమణ (సూపర్‌వైజరు); ఎం. లక్ష్మీపతి (జూని యరు ఇంజనీరు); వై. ఎల్. ఎన్. ఆర్. శర్మ (స్విచ్‌బోర్డు ఆపరేటరు); ఎ. దక్షిణా మూర్తి (ఫోర్‌మెన్ ); సిహెచ్. బాల చిన్నయ్య, ఎస్. నరసింహారెడ్డి, షేక్ మస్తాన్, ఎన్. నాగయ్య, నయ్యద్ నుభాన్, ఎం. లక్ష్మయ్య (ఎలక్ట్రిషియన్లు, ఎన్. ఎం. ఆర్. లు) - వీరూ గాయపడిన వారు. రమణ, లక్ష్మీపతి, శర్మగారల పరి స్థితి ముందు ఆందోళనకరంగా వుండినది గాని, ఇప్పుడు గండం గడచింది.

ఇంత పెద్ద థర్మల్ స్టేషన్‌లో ఏ ప్రమాదం జరిగినా సరైన వైద్యసహాయం లేదట; ఆస్పత్రికి తీసుకొనిపోవుటకు అంబులెన్సుకూడాలేదట. అక్కడ పని జేసే వందలాదిమంది ప్రాణాలు విలువైనవి. ప్రమాదసందర్భాలలో తగినరక్షణ ఏర్పాట్లు వుండడం అవసరం.

## యువతిచావు

బృందావనంలోని ఉష కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలో వుపాధ్యాయినిగా వుంటున్న 19 సంవత్సరాల ముస్లిం యువతి షేక్ రహంతున్నీసా 17 తేది రాత్రి ఆ కేంద్రంలోని వంటగదిలో వురి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. 18 తేది ఉదయం ఈ దృశ్యాన్ని చూచి నపుడు ఆమె మునకాళ్లు నేలకు తగిలి వుండినవి. తెల్లనిచీర ధరించి, సజీవంగా నిలబడి వున్నట్లే వుండినది. ఉరిచావు లోని వికారవైఖరులులేవు. ఆమె మొదటి భర్త విడాకులిచ్చాడని; ద్వితీయ వివాహ ప్రయత్నం వుండినదని తెలుస్తున్నది. ఆమెతో ఆమెతల్లి, చెల్లెలు వుంటున్నారట.

ఇది ఆత్మహత్యో, మరేదైనానో; ఆత్మ హత్యకు కారణమేమిటో వూహించలే కున్నారు. ఈమె సౌందర్యవతి....అ అందమే ఆమెకు శత్రువుగా, కడకు మృత్యువుగాకూడా పరిణమించిందేమో?

## విద్యార్థి మోసం

వి. ఆర్. కాలేజి పి. యు. సి. విద్యార్థి వున్నవ చిన్నయ్య పేరుతో, ఆత్మకూరు తాలూకా బొమ్మవరం అగ్రహారంవాసి ఇరుకుమాటి శ్రీనివాసులు దర్జాగాకూర్చొని సైన్సు పరీక్షాపత్రం వ్రాస్తుండగా, ప్రిన్సి పాల్‌గారు అనుమానించి పోలీస్ రిపోర్టు చేశాడని, పోలీస్ ఇరువురు విద్యార్థులను అరెస్టుచేసి, జామీనుమీద విడుదలచేసిం దని తెలుస్తున్నది.

ఎక్కువ మార్కులొస్తే మెడికల్‌సీటు సంపాదించుకోవచ్చుననే కక్కుర్తితో ఈ మోసపుకృత్యానికి పాల్పడినట్లున్నారు! ఈ విధంగావున్నాయి మనపిల్లల చదు వులు, శీలాలు!

## కానిస్టేబిలుకు కాళ్ళు విరిగాయి!

కోవూరు స్టేషన్‌కు చెందిన 6 మంది పోలీస్‌కానిస్టేబిల్స్ 16 తేది రాత్రి టాక్సే షన్ తనిఖీడ్యూటీలో ఒక టూరిస్టుబస్‌ను నిలిపి చెక్ చేస్తుండగా, ఒకకారు (ఎ. పి. పి. 3494) అతివేగంగా దూసుకొనిపోవ డంలో ఒక కానిస్టేబిల్ చొక్కా ఆ కారు అద్దానికి పట్టుకొని, కారు నిలవనికారణ ముగా, అతను ఆ కారుతోబాటు ఈడ్చుక పోబడి, రెండుకాళ్ళు విరిగి, నెల్లూరుపెద్దా స్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పేరు కోటేశ్వరరావు. ఆ కారు అతనిని రెండు ఫర్లాంగులు ఈడ్చుకొనిపోయి, ఎదురు లారీరాగా నిలిచిందని, అప్పుడు దిగిలిన కానిస్టేబిల్స్ పరుగెత్తి కారును పట్టుకొని, డ్రైవరును అరెస్టుచేశారని తెలు స్తున్నది. ఈకారు ఏవో స్మగుల్డువస్తువులు తీసుకపోతుండినదని, బహుశా దొంగ బం గారుగా వుండవచ్చునని, కారులో కొం దరు షేక్‌లుకూడా వుండినారని తెలుస్తు న్నది. ఆ షేక్‌లు ఈ కోటేశ్వరరావుకు ఏదో ఆశ పెట్టారని కూడా అంటారు.

## ప్రొహిబిషన్ పోలీస్‌పై దౌర్జన్యం

సారాయిఅమ్ముతుండిన కావలిచి వాస్త వ్యుణ్ణి ఒకర్ని ప్రొహిబిషన్ పోలీస్‌అరెస్టు చేసి కావలిదిగోనే వున్న తమ ఆఫీసుకు తీసుకొనిపోగా; అతనిమగ 14 మంది దాడిచేసి, హెడ్ ఆఫీసరును కొట్టి, అతన్ని విడిపించుకొనిపోగా; ప్రొహిబిషన్‌శాఖ సంతపేట పోలీస్ స్టేషన్‌తో కుయ్యో మొర్రో అని చెప్పు కోగా వాళ్లు ముగ్గురు స్త్రీలతో కలిసి మొత్తం 8 మందిని అరెస్టుచేసి, బెయిల్ మీద వదిలారట!

పాపం! ప్రొహిబిషన్‌శాఖ రాత ఎప్పుడూ ఇంతే!

## టవున్‌హాలు

హైదరాబాదులో లక్షలు ఖర్చుబెట్టి అధు నాతనంగా నిర్మింపబడిన రవీంద్రభారతినే అమర్త్య ఒకాయన దాంట్లోనే మాట్లాడుతూ 'This dirty stupid theatre' అన్నాడట.

మన టవున్‌హాలును ఇకనెవరూ ఏమీ అనడానికి వీల్లేదు. ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు సింగారించి చీకటిని, చెమటను పోగొట్టారు పాలకులు. శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారి పక్షంగా పెత్తనం వహిస్తున్న శ్రీ పత్తి నరసింహం హాలువట్ల శ్రద్ధానక్తులనే ప్రద ర్శిస్తున్నారు. భోజనశాలలు నిర్మించి, పుర మందిరాన్ని కళ్యాణయోగ్యం చేయబో తున్నారట. ఒక పార్కును కూడా పెంచి పూర్వపు అందాన్ని పునరుద్ధరించమని మనవి.

## మురికికూపం

సెంట్రల్‌బ్యాంకు వెనుక వుంటూ, గాంధీనగర్ అనేపేరుతో పిలువబడుతూ, రాజప్రాసాదాలవంటి భవనాలు కలిగి, హేమాహేమీలున్న ఆప్రదేశం జలదారి సిల్లు పారుతూ మురికికూపంగావుంది. పాపం!సుబ్రహ్మణ్యస్వామికూడా ముక్కులు మూసుకొని మునిసిపల్ ఆరోగ్యశాఖను శపిస్తూ నిస్సహాయుడుగా వున్నాడు.

మున్సిపాలిటీ! దయచేసి ఒక్కసారి అపాయింతాన్ని చూడండి.

## ధాన్యం ధరలు

రెండవ పంట ధాన్యానికి క్వింటాల్‌కు రూ 4 లు పెంచుతూ ప్రభుత్వం వుత్తరువు చేసింది. అంటే మన శేనర్లు, దొంగ నంబర్లు వగైరాలకు మాత్రం ఈ పెంపకం వర్తిస్తుందన్నమాట. మొలగొలుకుకు వర్తిం చదు. పత్రికా ప్రకటన తప్ప, అధికార యుతంగా ఎలాంటి వుత్తరువులు ఇంకా చేరనట్లు, ఇక్కడ అధికార వర్గాలలో విచారించగా తెలిసింది.

## హాలికునికి సభ్యత్వం

శ్రీ మరుపూరు కోదండరామరెడ్డిగారు ఆంధ్రసాహిత్యఅకాడమీ సభ్యుడుగా కో ఆప్టు చేసుకోబడినారట.

హాలికునికి ఇది ఒక పెద్ద పదవికాదు. అయినా అభినందిస్తున్నాము.

## చిన్న సవరణ

'నేను ఏ. సి. కి స్టేషన్‌లో మాలే వేయలేదు; అలాంటప్పుడు పెద్దమాలవేసి సత్కరించాననడమేమిటి?' అని వ్రాస్తు న్నారు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి గారు. గతవారం మా వార్తపై వచ్చిన జవాబిది.

పొరపాటుకు చింతిస్తున్నాం.

## ఎన్నాళ్ళకెన్నాళ్ళకు!

నెల్లూరు వైతరణిగా, దోమల సంతతికి సురక్షిత జనన-నివాస కేంద్రంగా, పౌరులపాలిటి పాపపంకిలంగా పేరుమో గిన మల్లప్పకాల్వ పూడ్చడం ప్రారంభ మైందని స్పెషల్‌ఆఫీసరు శ్రీ ముత్తురా మా చెవినవేసిన సంతోషవార్తను మీకు వినుపించుటకు సంతోషిస్తున్నాము.

థర్మల్‌స్టేషన్‌లో వుత్పత్తిఅయ్యే బొగ్గ బూడిదను తెచ్చి ఈ కాల్వను పూడుస్తు న్నారట కూరగాయమార్కెట్‌వద్ద ప్రారం భమై సాగుతున్న ఈ కార్యక్రమం పూర్తి అయినప్పుడు శిలామహల్‌రోడ్డు మరింత విస్తృతం చేయబడుతుందట. చిల్లిగవ్వ ఖర్చులేకుండ జరుగుతున్నది ఇంత పెద్ద పని. థర్మల్‌స్టేషన్‌వాళ్ళకు అడ్డంపోయి నట్లు, మల్లప్పకాల్వ తేరకపూడినట్లు పర స్పరకంగా జరుగుతున్నది.

ఇంతకాలానికి నెల్లూరు పౌరులకు శాప విమోచనం జరుగుతున్నందుకు శ్రీ ముత్తు రాజు, థర్మల్‌స్టేషన్ ఎస్. ఇ. శ్రీ శాస్త్రి గారికి ధన్యవాదములు చెప్తున్నాము. ఈ కాల్వపూడ్పడం, ముందు టవున్‌హాలుకు యెదురుగా, ట్రంకురోడ్డును ఆనుకొని చేయవలసిందిగాను; మురుగునీటికి తగిన వసతి కల్పించవలసిందిగాను కోరుతు న్నాము. ——

## 'డాక్టర్ రామ్'

(2-వ పేజీ తరువాయి)

వివిధంగా అర్థంచేసుకున్నా రామచంద్రా రెడ్డి ఒక వ్యక్తిగాగాక, ఒక వుద్యమంగా, సంస్థగా ప్రచారంజరక్తాన్ని పొందగలి గాడు. మంచిగాని, చెడుగాని రామచంద్రా రెడ్డివచ్చి నిలబడితే, చుట్టూ ఎంతమందైనా చేరేవారు. కమ్యూనిస్టు అయినా, కొన్ని సందర్భాలలో ఆ స్వతంత్రంగా వ్యవహ రించినా అంత పాపులర్ కాగలిగారంటే, తన వైద్యవృత్తిని సామాన్యప్రజలకు అంత సన్నిహితం చేసినందువల్లనే సాధ్యమై వుంటుంది. రామచంద్రారెడ్డిగారిలో మానవసహజమైన లోపాలెన్నో వుండి వాయి; కాని వారిలోని మంచితనం, ఆర్ద్ర హృదయం, నిస్వార్థత- వీటిముందు అవి పరిగణనకే రాలేదు. డాక్టరుగా లక్షలు గడించగలిగిన ప్రతిభవారిది; కాని తన శక్తిని, వలుకుబడిని సంస్థపరం చేశారు కాని, కుటుంబానికి ఏమీ మిగుల్చుకోలేదు. ఎంత నిరాడంబరుడో, ఎంత వినయ వర్త నుడో, ఎంత శాంతశీలో, అంత ఆవేశ పరుడు, వుద్రేకి డాక్టరు రామచంద్రారెడ్డి. రాజకీయాలు, ఆవేశము లేకుంటే, రామ చంద్రారెడ్డి యింకెంతో వివాదరహితు డుగా, సర్వప్రియుడుగా ఆరాధ్యుడై వుండే వారు.

నెల్లూరులో మెడికల్‌కాలేజి స్థాపన కోసం కృషిచేసిన, కలలుకనిన యిద్దరూ మరణించారు. మొట్టమొదట యిప్పటి నెల్లూరు పాలిటెక్నిక్ వున్నచోట మెడికల్ కాలేజిని స్థాపించాలని కొంత కృషి చేశారు డాక్టర్ రామ్. ఆతర్వాత శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారు మెడికల్ కాలేజి కోసం తపనపడ్డారు. ఆ యిద్దరూ ఇప్పుడు లేరు. వారి కలమాత్రం అట్లనేవుంది.

డాక్టరు రామచంద్రారెడ్డి ప్రయుమిని ష్టగా, ప్రజానాయకుడా అంత పేలాది జనం వచ్చి, క్యూలో కాచుకొనివుంది. వారి మృతదేహాన్ని దర్శించడానికి? వారి మరణవార్తను లెఫ్టుకమ్యూనిస్టు సోదరులు మైక్‌లో ప్రకటించారు, వొక దారిత్రక మటనగా ప్రచారంచేసారు మైక్‌లో. మంగళవారం రాత్రి చనిపోతే, బుధవారం రాత్రి అంత్యక్రియలు జరిగే వరకు-జన సమూహం ధారావాహంగా వారింటికి వచ్చిందంటే అసాధారణమైన విషయమే. రామచంద్రారెడ్డిగారి అంత్య క్రియలు 19 తేది రాత్రి జరిగాయి. వారి సోదరుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య కలకత్తానుండి వచ్చారు. మోటూరు హను మంతరావు, నండూరు ప్రసాదరావు, శ్రీమతి సూర్యావతి వగైరా అరుణారుణ నాయకులుకూడా వారి అంత్యక్రియలలో పాల్గొన్నారు.

డాక్టర్ రామ్ మరణానికి సంతాప సూచకంగా నెల్లూర్లో అనేకషాపులవారు బంకులవారు తమ తమ అంగళ్లుమూసారు. రిక్షాలు ఆపేశారు. కొందరు లెఫ్టు కమ్యూ నిస్టులు, డాక్టర్ అభిమానులు బృందంగా కల్పి ట్రంకురోడ్డంతా తిరుగుతూ షాపులు మూయమని అర్థించడంతో మూయని షాపులవారుకూడా తమ షాపులకు తాళా లేసి తమ సంతాపాన్ని ప్రకటించారు. బుధ వారంనాడు నెల్లూర్లో ఒకచిన్న సైలెంట్ మాదిరివుండింది.

భర్తను కోల్పోయిన రాజ్యలక్ష్మమ్మకు, వారిసోదరుడు సుందరయ్యకు, తండ్రిని కోల్పోయిన పీపిల్స్ పాలిక్లినిక్‌కు మా సానుభూతిని తెలియజేస్తున్నాము.

## రాఘవయ్య సానుభూతి

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ఈ సానుభూతి ప్రకటన చేస్తున్నారు—

అనల్పంపనీయమైన అన్నగారి అడుగు జాడల విద్రోహపు చీనా బాంధవ్యాన్ని మనం మరిచిపోగలిగితే, రామచంద్రా రెడ్డిగారి సేవాభరితమైన నిష్కళంక నిరుపమాన జీవితము ధన్యమైనదే. స్వజనముయొక్క దైవత్వము, దేశదాయా దుల నిరీశ్వరత్వము, తోడి ధనవంతుల నిరంకుశత్వము, నిరుపేదల అసహాయత అతని జీవితములో పెనగులాడు చుండిన వైరుధ్యములు. 1933-34 ప్రాంతములో మద్రాసు రాజకీయ కుట్ర కేసులో ముద్దయిలకు సంబంధించిన ఒక రహస్య విషయాన్ని అన్నవంపునవాకు అర్థరాత్రివేళ అందించడముతోనే నాకు రామచంద్రారెడ్డితో గలిగిన ప్రథమ పరిచయము. మా గమ్యస్థానములు ఉత్తర దక్షిణ ధ్రువములవలె నుండినను అతని సౌజన్యము, ఆదరము, శైశవ స్థితిని చిన్నబుచ్చు అమాయకపు మంద హాసము అనేకుల వలెనే నన్నుకూడా అతన్ని చేరదీసినవి. మధ్యవయస్సులోనే డాక్టరుగారు కన్నుమూయడం జిల్లాలోని అనేక పేద వ్యాధిగ్రస్తులకు తీరని నష్టము. ——

# టెండరు నోటీసు

సూళ్ళూరుపేట హరిజనవాడ - మన్నారుపోలూరు హరిజనవాడలలో రేడియోరూములను కట్టుటకు ఈ దిగువ సంతకము చేసిన వారిచే సీల్డు టెండర్లు 27-4-1967 తేది సాయంత్రం 3 గంటలకు సూళ్ళూరుపేట గ్రామ పంచాయతీ ఆఫీసులో నిర్ణీతమైన డిపాజిట్టు కట్టిన రశీదుతో దాఖలు చేసికొనవలెను. వచ్చిన టెండర్లు అదేరోజు సాయంత్రం 4 గంటకు టెండరు దారుల సమక్షములో తెరువబడును. టెండరు షరతులు వగైరాలు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

| పనివివరము | ఎస్టిమేటు మొత్తము | డిపాజిట్ చేయ వలసిన మొత్తం |
|---|---|---|
| (1) సూళ్ళూరు హరిజనవాడలో రేడియోరూము కట్టుపని | రూ. 1500/- లు | రూ. 38/- లు |
| (2) మన్నారుపోలూరు హరిజనవాడలో రేడియోరూము కట్టుపని | రూ. 1500/- లు | రూ. 38/- లు |

—యస్. రామకృష్ణ, కార్యనిర్వహణాధికారి.

## పాత జ్ఞాపకాలు

# యాభై ఏళ్ల క్రితం కావలి పట్టణం

ఏప్రెల్ 1 తేదీ కావలి మునిసిపాలిటీ అయింది. పౌరులు వద్దన్నా అయింది జిల్లాలో ఇది మూడవ మునిసిపాలిటీ. వైశాల్యంలో, జనాభాలో, చదువులో, రూపురేఖా విలాసంలో, వ్యాపారంలో, రాజకీయాలలో కావలి ఎంతో అభివృద్ధిచెంది దిః ముందడుగువేసింది నాటి కావలికి, నేటి కావలికి పోలికేలేదు. అర్ధశతాబ్ది-క్రితం కావలి ఎట్లావుండినదో న్యాయవాది శ్రీ ఎం. వెంకటనారాయణయ్యగారు అక్షరచిత్రాన్ని యిస్తున్నారు. వారివ్యాసంలోని మొదటిభాగం ఈవారం యిస్తున్నాము. ఈతరంవారికి అతరం కావలిని పరిచయంచేసే వ్యాసంకాబట్టి ఆసక్తిజనకంగా వుండగలదని ఆశిస్తాము. —సం.

### శ్రీ ఎం. వెంకటనారాయణయ్య బి. ఏ.

అర్ధ శతాబ్దం క్రితం కావలి ఎట్లా వుండినదో, కావలి చరిత్రనుగూర్చి చెప్పగలిగినవారు బహు కొద్దిమంది వుండవచ్చు. నేను కావలి గడ్డమీద పుట్టి పెరిగి, ఇప్పటికీ అక్కడనే జీవితము గడుపుచుండుటచేతను, జన్మభూమియెడవుండే సహజ అభిమానంచేతనున్నూ నాకు జ్ఞాపకమున్నంతవరకు కావలినిగూర్చి కొన్ని పాత విషయాలు ఈ వ్యాసంలో వుదహరిస్తాను.

నెల్లూరుకు 32 మైళ్లలో, సముద్రతీరానికి నాలుగుమైళ్ళలో, గ్రాండుట్రంకురోడ్డు మీద-రైల్వే సౌకర్యం కలిగిన పట్టణం కావలి. కావలికి ఆపేరు ఎట్లా వచ్చిందో ఖచ్చితంగా చెప్పగలిగినవారులేరు. ఉదయగిరి అబ్బాసలి నవాబు పరిపాలనక్రింద వుండినవుడు, సముద్రమార్గంగా శత్రువు రాకను కనిపెట్టుటకు నవాబుచే ఒక సైనిక కేంద్రం ఏర్పాటు చేయబడిందని, కావలి కోసంగా ఏర్పాటైనదికాబట్టి ఈ గ్రామానికి 'కావలి' అని పేరు వచ్చిందని కొందరు పెద్దలంటారు. పూర్వం కావలి మీదుగా దండుబాట వుండేదని, శత్రువుల రాకపోకలను తెలుపుటకు ఈగ్రామం నిర్మించబడిందని మరికొందరంటారు. ఈ రెండు వూహలకు-కావలి పేరుకు సంబంధం లేదేమోననిపిస్తుంది. ఎందువల్లనంటే, కావలిలో చిన్న కోటగాని, సైనిక కేంద్రం వున్న గుర్తులుగాని వెతికినా కనపడవు. అలాంటప్పుడు కావలిపేరు సైనిక కావలావల్ల కల్గిందని ఎట్లా భావించడం?

#### రెండుభాగాలు

నాకు వూహతెలిసేనాటికి కావలిరెండు భాగాలుగావుండేది - పాతవూరు, కొత్తపేట.

తూర్పున మాగాణి; దక్షిణంగా మాలవాడ, తాలూకాఫీసు; పడమటివైపు రైల్వేస్టేషను; వుత్తరం దొడ్లవారిఇంటికి ఆనుకొని వుండే తుక్కలగుంట — ఈ హద్దులమధ్య పాతవూరువుండేది. ఇక కొత్తపేట అనేది తూర్పువైపు మాగాణి, దక్షిణంగా పోస్టాఫీసు-రైల్వేస్టేషను, పడమరగా రైలుకట్ట, వుత్తరం చీకటితోపు — వీటిమధ్యవుండేది. నేను కొత్తపేటలోని జొన్నలగడ్డవారివీధిలో వుంటుండినవాణ్ణికాబట్టి, పాతవూరుకంటే కొత్తపేట సన్నిహితత్వంఎక్కువ. అందువల్ల దానిరూపాన్నిగూర్చి కొంత వివరంగా చెప్పగలను.

#### బుడ్డిలాంతర్లు

కొత్తపేటలో వుప్పులపల్లివారివీధి, ట్రంకురోడ్డు జొన్నలగడ్డవారివీధి, ట్రంకురోడ్డును వుప్పులపల్లి వారివీధిని కలిపే పెట్లూరువారివీధి ముఖ్యమైనవి. ఈ వీధులలోనే బుడ్డిలాంతర్లువుండినవి. ఈ లాంతర్లు ఇప్పుడులేకపోయినా, ఆ పేరు మాత్రం శాశ్వతంగా నిలబడిపోయింది. ఏడవ ఎడ్వర్డు (ప్రిన్సు ఆఫ్ వేల్సు) మన దేశాన్ని సందర్శించినప్పుడు వారి గౌరవార్థమో, లేక వారిరాక జ్ఞాపకార్థమో పంచాయతీబోర్డువారు ఈ బుడ్డిలాంతర్లను కట్టించారు. అప్పుడే శ్రీ వుప్పులపల్లి ఆదిశేషారెడ్డిగారు రైల్వేస్టేషనువద్దవుండే టౌను నేషనల్ రీడింగురూమ్‌ను కట్టించినట్లు తెలుస్తున్నది.

#### ఆనాటి బజారు

పూర్వం కావలి బజారు అంగళ్లన్నీ ట్రంకురోడ్డుకు యిరువైపుల, బుడ్డిలాంతర్లకు నాలుగువక్కల ఒక ఫర్లాంగు దూరములోనే వుంటూవచ్చాయి. అప్పట్లో గ్రామం చిన్నదైనకారణంగా హోల్‌సేల్ కమీషను కొట్లు లేనేలేవని చెప్పవచ్చు. నేరెళ్ల వెంకయ్యశెట్టి మాత్రం తాటిబెల్లం వ్యాపారం భారీగాచేస్తూ, ప్యారీ అండ్ కో వారికి రైలు మీద రవాణాచేస్తుండేవాడు.

కావలి చుట్టుపట్ల గ్రామాదులలో తాటి ఈత వగైరాచెట్లు మెండు. ఆ గ్రామాలలో గమండ్ల కులస్తులుకూడా యెక్కువ. వాళ్ళు చెట్లనుగీసి, బెల్లం తయారుచేసి కావళ్ళమీద మోసుకొనివచ్చి శెట్టిగారికి అప్పజెప్పేవారు. అప్పట్లో పోటీఅనేది లేనేలేదు. ఈ వ్యాపారంవల్ల, వడ్డీవ్యాపారంవల్ల నేరెళ్ల వెంకయ్య కుటుంబం నేటికీని కావలిలో సంపన్న కుటుంబంగా వుంటున్నది.

#### చిరుతిండ్లు

కావలి బజారులో విరివిగా బుట్టలలో రేగలు, బుర్రగుంజు, తాటిటెక్క, తాటిపండ్లు వగైరాలు తెచ్చి అమ్మేవారు. మా చిన్నవయస్సులో బడికిపొయ్యే కాలబాలికలు బియ్యంగాని, లేక దినడబ్బో అర్ధణో యిచ్చి కొనుక్కొని తినేవాళ్లం. బియ్యం అప్పుడు చాల చౌక. రూపాయుకు 12శేర్లు! నెయ్యి వీశ రూపాయి లేక రూ 1-4-0 లు మాత్రమే!

అప్పుడు కాఫీహోటళ్ళులేవు. ప్రొద్దున్నే లేవడంతోటే హరహరా అని ఈకాలం మాదిరి సేవించుటకు ఇడ్లీ కాఫీ వగైరా పదార్థాలు లేవు. జొన్నలగడ్డవారివీధి, గుడ్లూరువారివీధిలో రెండు మిఠాయి అంగళ్ళుమాత్రం వుండేవి. అందులో వడ, పకోడా, కారపుబూంది, వాంపూస వగైరా తినుబండారాలు విక్రయించబడేవి. ప్రొద్దుటి పూట వేడి వేడి దోసెలు దొరికేవి.

#### తగాదాలు తక్కువ

కావలిలో ఒక విశిష్టత వున్నది. ఇది పల్లెటూరుకాదు, పట్టణమూనమూకాదు. ఈ గ్రామంలో పేర్కొనదగిన ఒక విశేషం ఎంత పేదవాడైనప్పటికీ ఒక చిన్న పూరి ఇల్లు కట్టుకొని, ఇంటికి ముందు వెనుక ఖాళీస్థలం వదలిపెట్టి ప్రహరీగోడ కట్టుకోడం సాంప్రదాయం. అందువల్ల ప్రతి ఇల్లూ ఒక చిన్న కోటలాగా (Castle) వుంటూ, ఇరుగు పొరుగువల్ల ఎలాంటి తొందరలూ లేక స్వతంత్రంగా ప్రశాంతంగా కాపురం చేయుటకు వీలుకలిగివున్నది. దీనివల్ల హద్దు గోడలనుగూర్చి తగాదాలుగాని, కోర్టు వ్యవహారాలుగాని పూర్తిగా లేవని చెప్పలేముగాని, చాల తక్కువనిమాత్రం చెప్పక తప్పదు.

#### జీవనోపాదులు— నీటికరువులేదు

ఈ గ్రామంలో ముఖ్యజీవనాధారం వ్యవసాయం. పెద్దచెరువు, పాపిరెడ్డి చెరువు, మందాడి చెరువు పేర్లతో మూడు వర్షాధారపు చెరువులున్నాయి. వీటికి వరవలు తక్కువ. సకాలంలో విపరీతంగా వర్షాలుకురిస్తే యివి నిండుతాయి. పెద్దచెరువనేది యిప్పటికీ నిండినదేలేదని చెప్పవచ్చు. సముద్రం పొంగితే కావలిచెరువు నిండుతుంది అనే సామెతకూడా వుండేది. కావలిలో బొంతరాతిగనులు విస్తారంగా వుండేవి. వడ్డెకులస్తులుకూడా కావలిలో ఎక్కువగానేవుండేవారు. బొంతరాళ్లుతీసి విక్రయించడం; ఇండ్లగోడలు కట్టడం, బావులు త్రవ్వడం వగైరా పనులు వారికి జీవనాధారం. వైశ్యులకు వ్యాపారమేవృత్తి. బ్రాహ్మణులకు వుపాధ్యాయవృత్తి, వేదపారాయణలు నేర్చుకొని మతకార్యములు చేయుటద్వారాను, ఇనాములనుండి వచ్చే ఆదాయంద్వారాను వారు బ్రతికేవారు. కావలి పౌరులకు మంచి జీవనోపాధిని కల్పించే పరిశ్రమలుగాని, వాణిజ్యంగాని చాలతక్కువ; తక్కువేమిటి, లేనేలేవని చెప్పవచ్చు. అప్పట్లో జనాభా తక్కువ కాబట్టి నీటిఎద్దడివల్ల ప్రజలు సంకట పడలేదు. (సశేషం)

—

## లోకవృత్తం

(3వ పేజీ తరువాయి)

ఆ పక్షానికి సంపూర్ణ జాతీయభావం గలదనేమాట ప్రాకి, నిజంగా ఆమాట రుజువై, ఆపక్షానికి మనరాజ్యం లభ్యమైతే అమర్నాడే ఆయూబ్‌ఖాన్ మనతో స్నేహానికి రాకపోతే మాపేరే మార్చుకుంటాం. కాని ఇదంతా అయ్యేనా, పొయ్యేనా?

ఈలోగా మనం జాతీయ, మళ్లీ మాట్లాడితే సోషలిస్టు భావాలుగల పక్షాల నాయకుల చిత్తవృత్తితో మనం తృప్తిపడవలెను. వీరియందు వుట్టిపడేటంత దేశభక్తితోనే మనం కాలక్షేపం చేయవలసివున్నది.

• • •

మన రక్షణ ముఖ్యమనిమాత్రం మన నాయకులు గుర్తించకపోలేదు. అమెరికా—రష్యాకలిసి మనకు అణుశస్త్రశక్తిం సంరక్షణకై గ్యారంటీ చేయవలెనని వారడగదలచుకున్నారు.

ఈ కోర్కెకు సమాధానం వచ్చేవరకు అణుశస్త్రపు అంతర్జాతీయ సమాధాన ప్రతంపై మనం సంతకంపెట్టమని పెద్దలు అర్థంచేసుకున్నారు.

వెంటనే మనకు హితోపదేశం చేయడానికి బ్రిటిష్ ప్రభువా కారుసవచ్చారు. మునవుకూడా మనకీ ఒప్పందాన్నిగూర్చి నచ్చచెప్పడానికి ఈయనేవచ్చాడు. ఇండియాలో అమెరికా—రష్యాలకు యిటువంటి విషయాలలో బ్రోకర్‌పని చేయడానికి బ్రిటిషు సంతోషంగా పొప్పుకుంటుంది.

ఆ ఒప్పందంప్రకారం అణుశస్త్రశక్తి ప్రస్తుతం కలవారు తప్ప మిగిలినవారెవ్వరూ ఆ శక్తిని సృజించరాదు. కాని, ఈశక్తిగలవారు బుద్ధిమంతులై సంచరిస్తూ, మిగిలినవారిని దుర్మార్గపు దాడులనుండి సంరక్షిస్తారా? జవాబులేదు.

అందువలన మన నాయకులడిగిన గ్యారంటీ న్యాయమే.

అమెరికావద్దమాత్రమే ఈ గ్యారంటీ పొంది, అందువలన కలిగిన తీరికలోటి ఆర్థికంగా మనం బలపడి - రక్షణశక్తిం యితర్శతా పెంపుచేసుకుంటూ- అమెరికా వద్ద రుణంమాత్రం పొందకుండా మనం సంచరించవలెననే అభిప్రాయాన్ని మన దేశంలో మాన్యులైనవారు ప్రచారంచేసివున్నారు.

కాని, అది మన అలీనవిధానానికి భంగకరమని భయపడే మన నాయకులకు అదెట్లా రుచిస్తుంది?

అలీనవిధానం తప్పని మా మతం గాదు.

మన అభివృద్ధికోసం, రక్షణకోసం ఆ విధానమే అవసరమైతే దానినే అవలంబింతాం.

కాని, ఆ విధానమే ముఖ్యమని, దానికనుగుణంగా మన వృద్ధీ, రక్షణ సర్వం జరగవలెననే అభిప్రాయం పొరపాటని మాత్రం మేమనకతప్పదు.

చరిత్ర — జరుగుతున్నచరిత్ర — జరిగే చరిత్ర నేర్పుతు ః మనకీవిషయంలో సరియైనపాఠం.

• • •

ఇది మన రష్యాకథ. మన వ్యాపారం విషయంలో, రష్యాతో మనకుజరిగిన వ్యాపారం యెక్కువవుతూవచ్చింది. గత వారంలో ఈ అధిక్యాన్ని ప్రశంసిస్తూ పండగజరిగింది.

ఈ సహజీవన సమయంలో వాణిజ్యంలో పోటీద్వారా ప్రపంచంలోగల దేశాలన్నింటిలోకి జొరబడవలెనని కమ్యూనిస్టుసీమలు గట్టిప్రయత్నం చేస్తున్నవి.

ఇందువలన ఆ సీమలకు బేరం బాగా జరగడమేగాక, కమ్యూనిజంలోని తీవ్రత సడలబడిపోవడంలో కానికొక శాంతి సోపానంగా పరిణమిస్తుంది.

అందుకే చైనాకు రష్యామీద అంత కోపం! ——

## హైదరాబాదులేఖ

(మొదటిపేజీ తరువాయి)

లాటు. వీరంతా అన్ని సందర్భాలలో ఆయన పార్టీకి గ్రూపుకు చెందిన కాంగ్రెస్ వాదులే. ఏగదిలో ఏ సమయంలోచూసినా వీరే. ప్రభుత్వ నిర్ణయాలంటూ ఏమైనా ఈ కాలంలో జరిగినా, అవన్నీ ఈ ముఠా నాయకుల సమక్షంలో, వారి పళ్లెక్షితు ప్రకారాలికిలోనై జరిగివుంటాయనుకుంటే అతిశయోక్తి కాదేమో మన రాష్ట్రపరిపాలన ఎంత అధోగతి పాలయిందో తెలుసుకొనడానికి, కలెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రిచేసిన ప్రసంగమే తార్కాణం. గ్రామంలోకాని, తాలూకా జిల్లా స్థాయిలోకాని పనులు జరగడం లేదని, సత్వర, బాధ్యతారాహిత్యం, అవినీతి పెచ్చుపెరిగి పోతున్నాయని ఆయన అంగీకరించవలసి వచ్చింది. కొందరు కలెక్టర్లుకూడా ఈ స్థితికి రాజకీయవాదుల అనవసర జోక్యమే కారణమని స్పష్టంగా చెప్పేసారట. ——

## పంచాంగం

#### వృష్టి

ఏప్రెల్ 24, 30, మే 1, 2, 6, 7 తేదీలు వర్షసూచనలు.

#### భరణికార్తె

ఏప్రెల్ 27 తేదీ రాత్రి గం. 9-20 లకు భరణికార్తె; వృశ్చిక జలరాశిలో ప్రవేశమ్.

#### పెళ్లి ముహూర్తములు

ఏప్రెల్ 22, 26, 28 తేదీలు పెళ్ళి ముహూర్తములు.

#### ఏప్రెల్ తిథులు

| | | | |
|---|---|---|---|
| 22 శని | త్రయోదశి | రా. | 10-52 గ.వ. |
| 23 ఆది | చతుర్దశి | రా. | 8-15 గ.వ. |
| 24 సోమ | పూర్ణిమ | సా. | 5-39 గ.వ. |
| 25 మంగళ | కృ. పా. | మ. | 3-12 గ.వ. |
| 26 బుధ | విదియ | మ. | 12-57 గ.వ. |
| 27 గురు | తదియ | మ. | 11-01 గ.వ. |
| 28 శుక్ర | చవితి | ఉ. | 9-28 గ.వ. |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

——


## స్థిరాస్తి అమ్మకము

నెల్లూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి లిమిటెడ్ నెల్లూరు వారికి ఇ. పి. నెం. 594/63-64 రు ద్వారా లభ్యపడిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని 14-5-67 తేదిన బహిరంగముగా రాపూరు తాలూకా, కొమ్మిపాడు గ్రామ చావడివద్ద సాయంకాలం 4-30 గంటలకు యాలము వేయబడును. కొనదలచినవారు యాలము షరతులకు లోబడిన యాలములో పాడుకొనవచ్చును.

### స్థిరాస్తి వివరము:-

నెల్లూరుజిల్లా, రాపూరు తాలూకా, రాపూరు సబ్ రిజిస్ట్రారు ఇలాకా పేరంరాజుపల్లి మజరా, కొమ్మిపాడు గ్రామములోని ఈ క్రింది ఆస్తులు:-

1-వలాటు:- పట్టా నెం. 58 రు, సర్వే నెం. 393 రు, య 4-33 సెంట్లులో, య 1-24 సెంట్లుకు హద్దులు:- [తూ] అ. సుబ్బరాజు వెంకటరాజుగార్ల భూమి [ద] అ. రామరాజు తోట [ప] మద్దులూరు సుబ్బరాజుతోట [ఉ] అగ్రహారం యీదుల కంద్రిగ. షుమారు విలువ రూ. 1240/- లు.

2-వలాటు:- పట్టా నెం. 41 రు, సర్వే నెం. 395/1 రు, య 2-27 సెంట్లులో, య 0-76 సెంట్లు, సర్వే నెం. 395/2 రు, య 1-21 సెంట్లులో య 0-30 సెంట్లు. కుల్లా:- య 1-06 సెంట్లుకు హద్దులు:- [తూ] బంగారమ్మ చేను [ద] పాపావు సానర్సువగైరా భూమి [ప] ముద్దులూరు సుబ్బరాజుభూమి [ఉ] అ. సుబ్బరాజు వెంకటరాజుగార్లభూమి. షుమారు విలువ రూ. 424/-

3-వలాటు:- పట్టా నెం. 58 రు, సర్వే నెం. 389/1 రు, య 0-58 సెంట్లులో, య 0-17 సెంట్లుకు హద్దులు:- [తూ] గ్రామనత్తము [ద] అ. రామరాజు తోట [ప] బండిదారి [ఉ] ముద్దులూరు సుబ్బరాజు తోట. షుమారు విలువ రూ. 68/- లు.

4-వలాటు:- పట్టా నెం. 58 రు, సర్వే నెం. 396/1 రు, య 0-70 సెంట్లు భూమికి హద్దులు:- [తూ] పా. సా. నర్సుభూమి [ద-ప] ముద్దులూరు సుబ్బరాజు భూమి [ఉ] అ. వెంకటరాజు వగైరాల భూమి. షుమారు విలువ రూ. 280/- లు.

వివరములకు:-

కార్యదర్శి - కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు,
(పోస్టుబాక్సు నెం. 6 రు — నెల్లూరు.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore